సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
శనివారం 27 జూలై 2024 పేజీలు 12

## లక్ష్యం మేరకు ప్రాపర్టీ ట్యాక్స్

# వసూలు చేయాలి

### జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): లక్ష్యం మేరకు ప్రాపర్టీ ట్యాక్స్ వసూలు కు చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆమ్రపాలి తెలిపారు. శుక్రవారం జోనల్ అడిషనల్ కమిషనర్ లతో ఆమె టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... సి ఆర్ ఎం పి ద్వారా చేపట్టిన రోడ్లకు సంబంధించిన ఏజెన్సీ లతో చేసుకున్న అగ్రిమెంట్ డిసెంబర్ వరకు గడువు ఉన్నందున పెండింగ్ లో ఉన్న మెయింటెనెన్స్ పనులు వెంటనే పూర్తి చేయించాలని జోనల్ కమిషనర్లను ఆదేశించారు. ఏజెన్సీ ఒప్పందం లో ఉన్న అంశాలకు పెండింగ్ పనులను పూర్తి చేయాలని తెలిపారు. అవసరమైతే ఏజెన్సీ లతో జోనల్ స్థాయిలో సమీక్ష చేసి ఒప్పందం చేసుకున్నవిధంగా ఏమైనా గ్యాప్ ఉంటే వెంటనే పనులు చేయించాలని తెలిపారు. డెంగ్యూ వ్యాధి నియంత్రణకు చేపట్టిన అవగాహన కార్యక్రమాలు మరింత ముమ్మరంగా చేపట్టాలని తెలిపారు. దోమల తో వచ్చే వ్యాధులతో పాటుగా ఈగల ద్వారా వచ్చే వ్యాధుల పై కూడా అవగాహన కల్పించాలని తెలిపారు. పరిసరాల పరిశుభ్రత పై నగర వాసులు దృష్టి సారించాలని సూచించారు. కమ్యూనిటీ హాల్స్ వివరాలు సర్కిల్ వారీగా పూర్తి నివేదిక సమర్పించాలని కమిషనర్ ఆదేశించారు.

## సీజనల్ వ్యాధులపై ప్రజలు

# అప్రమత్తంగా ఉండాలి

- మేయర్ దొంతగాని శాంతికోటేష్‌గౌడ్
- శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని ప్రారంభించిన మేయర్
- పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- చెత్తాచెదారం పెరిగిన పిచ్చిమొక్కలను ఎప్పటికప్పుడు తొలగించాలి
- పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వకుండా చూసుకోవాలి



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ దొంతగాని శాంతికోటేష్‌గౌడ్ అన్నారు. శుక్రవారం డ్రై డే కార్యక్రమం సందర్భంగా కమిషనర్ తాజ్‌మోహన్‌రెడ్డి, వైద్యాధికారులతో కలిసి ఆమె ప్రారంభించారు. 18వ డివిజన్‌లో పాదయాత్ర చేస్తూ ప్రజలకు అవగహన కల్పించారు. రోడ్లపై నిలిచిన మురికికుంటల్లో మున్సిపల్ సిబ్బందిచేత బ్లిచింగ్ పౌడర్ చల్లించి, దోమమందు పిచికారి చేయాంచారు. ఈసదర్భం గా ఆమె మాట్లాడుతూ... వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు వ్యాపిస్తాయని, తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఇండ్లలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. చెత్తాచెదారం పెరిగిన పిచ్చిమొక్కలను ఎప్పటికప్పుడు తొలగించాలని కోరారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో నిలిచి ఉన్న నీరును ఖాళీ చేయాలని తెలిపారు. మురుగుకాలుల్లో చెత్తాచెదారం లేకుండా తొలగించి వ్యాధులు వ్యాపించకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. సీజనల్ వ్యాధుల నివారణకు తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈకార్యక్ర మంలో డాక్టర్ హరిత, షౌకత్ ఆలి, ఆశవర్కర్లు, డివిజన్ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గోన్నారు.

## రాష్ట్ర బడ్జెట్‌లో జిహెచ్ఎంసికి

# రూ. 3,065 కోట్ల కేటాయింపు

### మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్ల సంబరాలు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): రాష్ట్ర బడ్జెట్ లో జిహెచ్ఎంసి కి రూ. 3,065 కోట్ల కేటాయింపు పై శుక్రవారం జిహెచ్ ఎంసి ప్రధాన కార్యాలయంలో మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు సంబరాలు జరుపుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి తో పాటు పలువురు కార్పొరేటర్ లు పాల్గొని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు మిగతా 2లో



## ప్రతి ఉద్యోగికి

# పదవీ విరమణ తప్పదు

### ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కాప్రా, మేజర్ న్యూస్, ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పదు అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు అన్నారు. శుక్ర వారం చర్లపల్లి డివిజన్ పరిధిలోని సిరి గార్డెన్ లో ప్రధానోపాధ్యా యులు చర్లపల్లి విజయ్ కుమార్ పదవి విరమణ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో నాయకు లు మహేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ మహిళల ఆర్థిక దృక్పథం

### కాపాడేవారి నుండి పెట్టుబడిదారుల వరకు,

### అనూప్ సేథ్,చీఫ్ డిస్ట్రిబ్యూషన్ ఆఫీసర్, ఎడెల్విస్ లైఫ్ ఇన్సూరెన్స్ చే

edelweiss life insurance

హైదరాబాద్,మేజర్ న్యూస్: మహిళలు సాధారణంగా యిన్ యాంగ్ శక్తుల సమతుల్యం కలిగి ఉంటారు,వారు వైవిధ్య భరితమైన రంగాలలో నాయకత్వ భూమికలు పోషిస్తారు, అయినా ఆర్థిక విషయాల విషయానికి వచ్చేసరికి, వాళ్ళు వెనకే ఉండిపోతున్నారు. ఒక మార్పు రాబోతున్నప్పటికీ, అది ఇంకా ప్రారంభ దశలలోనే ఉంది. ఏఎంఎఫ్ఐ వార్షిక నివేదిక 20-23 ప్రకారము, గత 3 సంవత్సరాలలో 27.50 లక్షల మహిళలు మ్యూచువల్ ఫండ్స్ కొనుగోలు చేయడముతో ఒక సానుకూల ధోరణి కనిపించింది.బీమా రంగంలో ,ఎఫ్వై23లో మహిళలు 34% జీవిత బీమా పాలసీలను కొనుగోలు చేసి ఆర్థిక భద్రత ప్రయత్నాలను చూపారు. ఈ ప్రయత్నాలు ఉన్నప్పటికీ, నేపథ్యం , వైవాహిక స్థితి లేదా వృుత్తితో సంబంధం లేకుండా మహిళలందరికి కీలకమైన సంపూర్ణ ఎస్టేట్ ప్లానింగ్ ఇంకా ఉపేక్షకు గురి అవుతూనే ఉంది. కొన్ని అపోహలు సామాజిక నిబంధనలు **మహిళల ఆర్థిక సాధికారతకు అవరోధాలు కలిగిస్తున్నాయి:** వారసత్వ ప్రణాళిక గురించి సంప్రదాయ అవగాహన : భారతదేశములో, ఎంతోకాలంగా వారసత్వ ప్రణాళిక పురుష-ఆధిపత్య రంగముగా ఉంది. ప్రగతిశీల చట్టపరమైన మార్పులు ఉన్నప్పటికీ, తమ ఆర్థిక భవిష్యత్తును సురక్షితం చేసుకొనుటకు మహిళలు వారి హక్కులను అర్థంచేసుకోవడం వారసత్వ ప్రణాళికలో చురుగ్గా పాల్గొనడం ముఖ్యం.

**మహిళలు డబ్బు విషయములో ఉన్న అపోహలు:** మహిళలకు తరచూ ఆర్థిక చతురత లేదని లేదా ప్రమాదాలపట్ల-అయిష్టత ఉందనే మూస పద్ధతులను ఎదుర్కొంటారు. ఇది పెట్టుబడి పెట్టాలనే వారి ఆలోచనను అడ్డుకుంటుంది.సామాజిక ఆకాంక్షలు,లింగ సంబంధ నియమాలు కూడా ఆర్థిక విషయాల నియంత్రణను తీసుకోవడములో వారిని నిరుత్సాహపరుస్తాయి. సంరక్షణ అందించడం కెరీర్-బ్రేక్లపై ఆర్థిక ప్రభావము:సంరక్షణ అందించే బాధ్యతలలో మహిళలకు అసమాన భారం మోపబడుతుంది, తత్ఫలితంగా కెరీర్ లో అంతరాయాలు తగ్గుతున్న సంపాదనా సామర్థ్యం తలెత్తుతాయి. ఈ ఆర్థిక పెట్టుబడులు సంపాదించే సామర్థ్యముపై ప్రతికూల ప్రభావాల గురించిన ఆందోళనలు వారిపై మరింత భారాన్ని వేస్తున్నాయి.

**మహిళలకు ఎస్టేట్ ప్రణాళిక ఎందుకు అవసరం భవిష్యత్ వారసులు:** ఎకనామిక్ సర్వే 2021-22 ప్రకారము పురుషుల కంటే భారతీయ మహిళలు అనేక సంవత్సరాలు ఎక్కువగా జీవిస్తుండగా, కుటుంబ సంపదను వారసత్వంగా పొందుటకు వారు సమానంగా అవకాశం కలిగి ఉన్నారు. ఈ జనాభా సంబంధ మార్పు ఎస్టేట్ ప్రణాళిక యొక్క ప్రాముఖ్యతను చూపుతుంది. ప్రభావితం చేసేవారు: మహిళలు తమ కుటుంబాలలో,ఆర్థిక నిర్ణయాలు తీసుకోవడములో గుర్తించదగిన ప్రభావం కలిగి ఉంటారు. సామెత చెప్పినట్లు,ఒక పురుషుడు చదువుకుంటే, అతను మాత్రమే విద్యావంతుడు అవుతాడు, కాని ఒక మహిళ చదువుకుంటే, ఒక తరం మొత్తం విద్యావంతులు అవుతారు. పురుషులతో సమానంగా ఆర్థిక ప్రణాళికలో చురుగ్గా పాల్గొనడము,ఆర్థిక విషయాల పట్ల అవగాహన ను నైపుణ్యాన్ని పెంచుతుంది. తద్వారా కుటుంబములో ఆర్థిక నిర్ణయాలు-తీసుకోవడములో లింగ సమానత్వము పెంపొందిస్తుంది. అంతేకాకుండా, ఇది పిల్లలలో వారసత్వ ప్రణాళిక ప్రాముఖ్యతను ఉసిగొల్పుతుంది, తద్వారా వారిని భవిష్యత్ తరాలను ఆర్థిక సుస్థిరతకు సిద్ధం చేస్తుంది. అందుచేత, మహిళలు తమ ఆర్థిక భవిష్యత్తును సురక్షితం చేసుకొనుటకు భవిష్యత్ తరాలకు సాధికారతను అందించుటకు వారసత్వం ఎస్టేట్ ప్రణాళికలో నిమగ్నం కావడం ముఖ్యమైనది: చివరి విల్లు నిబంధన: తాము మరణించిన తరువాత తమ ఆస్తులు సరైన వ్యక్తుల చేతులలోకి వెళ్తాయని, వారి ఆసక్తులు రక్షించబడతా యని నిర్ధారించుటకు తమ సంపదను కేటాయించడం కోసం విల్లు ఎవరికైనా కీలకమైనది. విల్లు లేకుండా, ఆ సంపద ఎవరికి చెందుతుంది అనేది చట్టం నిర్ణయిస్తుంది, అది మీ ఇష్టాలకు వ్యతిరేకంగా ఉండవచ్చు. నామినేషన్: మీకు ఏదైనా జరిగితే, ఆస్తుల బదిలీ సులభతరం చేయడానికి అన్ని పెట్టుబడులకు నామినీలను నిర్ణయించడం అవసరం. తరువాత గందరగోళం లేకుండా,మీ నామినీలు తమ పాత్రను తెలుసుకోనివ్వండి. బ్యాంక్ ఖాతాలు, ఆస్తి, స్టాక్స్ ఇతర పెట్టుబడుల వంటి వివిధ ఆస్తుల కొరకు నామినేట్ చేశారని నిర్ధారించుకోండి. పదవీవిరమణను ప్రణాళిక చేస్తున్నారా: బాగా-ఆలోచించుకున్న ఒక పదవీవిరమణ ప్రణాళిక సానుకూల వారసత్వాన్ని వదిలి వెళ్ళటానికి కీలకమైనది. సరిపోని పొదుపులు ప్రతికూలత ఉన్న సమయములో తమ నిధులు ఖాళీ అయ్యే ప్రమాదములో పడేస్తాయి, దానితో తరువాతి తరాలకు ఎలాంటి వారసత్వం వెళ్ళదు. ఒక ప్రాథమిక నియమముగా, పదవీవిరమణ తరువాత జీవనశైలి నాణ్యతను నిలిపి ఉంచుకొనుటకు గణనీయమైన మొత్తాన్ని పొదుపు చేసుకోవడం, వార్షిక ఖర్చులకు సుమారు గా 30 ద్రవ్యోల్బణానికి 7%, సూచించబడుతుంది బీమా ద్వారా ఒక వారసత్వాన్ని సృూఎష్టించడం: కుటుంబాలలో మహిళలు సాధారణంగా డబ్బు నిర్వహణాధికారు లు పాత్రను తీసుకుంటారు, దానితో భవిష్యత్ తరాలకు ఒక వారసత్వాన్ని సృూఎష్టించడము యొక్క ఆవశ్యకతను పరిగణించవలసి ఉంటుంది. సంపదను క్రోడీ కరించుకొనుటకు, పాలసీదారుడు లేనప్పుడు కూడా ఆర్థిక సురక్షతను అందించడము కొరకు ఒక మాధ్యమముగా బీమా ఉపయోగపడుతుంది. అదనంగా,బీమా ఉత్పత్తులు అప్పులు, ఋణాలు పన్నుల విషయములో రక్షణను అందించగలవు, తద్వారా కుటుంబ సభ్యులకు ఆర్థిక భారాన్ని తగ్గించగలవు. ఎస్టేట్ ప్రణాళికను ఆలస్యం చేయడం అంటే మీ వారసత్వాన్ని విధికి వదిలేయడం వంటిది; ఈరోజే చర్య తీసుకోవడం అనేది మీ కోరికలు రేపటి ఫలితాలను రూపొందిస్తాయని నిర్ధారిస్తుంది.

### రాష్ట్ర బడ్జెట్లో జిహెచ్ఎంసికి

## రూ. 3,065 కోట్ల కేటాయింపు

**మొదటి పేజీ తరువాయి :** తెలుపుతూ బాణా సంచ కాల్చి, మిఠాయిలు పంచి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ... రాష్ట్ర బడ్జెట్ లో హైదరాబాద్ నగరాభివృఎద్ధికి సుమారు 10 వేల కోట్ల రూపాయలు కేటాయించడం ఆనందంగా ఉందన్నారు. ముఖ్యంగా జిహెచ్ ఎంసి కి రూ. 3,065 కోట్లు కేటాయించిన ముఖ్యమంత్రి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జలమండలికి రూ. 3385 కోట్లు కేటాయింపు తో నగరంలో అతి ముఖ్యమైన మంచినీరు, డ్రైనేజీ సమస్యలు పరిష్కారమవుతాయని ఆశిస్తున్నట్లు తెలిపారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నగరం మౌలిక సదుపాయాల కల్పన పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృూఎష్టి పెట్టిందన్నారు. మెట్రో విస్తరణ, మూసీ అభివృూఎద్ధి, ఔటర్ రింగ్ రోడ్డు వరకు జిహెచ్ఎంసి విస్తరణకు హైడ్రా ఏర్పాటు, నగరాభివృూఎద్ధికి ఎంతో ఉపయుక్తం అవుతుందన్నారు. ఈ సందర్భంగా మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్ లు నగరాభివృూఎద్ధికి నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి కి, ఉప ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలిపారు.

## ప్రజా ప్రభుత్వంలో ప్రజా ఆమోదయోగ్యమైన బడ్జెట్

### రైతన్నల పాలిట పక్షపాతిగా నిలుస్తున్న రేవంత్‌రెడ్డి పాలన

### టి పిసిసి ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వార్షిక బడ్జెట్ 2024-2025 ఆకాంక్షలు, రాష్ట్రాభివృద్ధి, పేదల సంక్షేమాన్ని సమన్వయం చేసుకొని రూపొందించిన బడ్జెట్ గా ఉందని టి పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మదుసూదన్‌రెడ్డ తెలిపారు. వ్యవసాయ రంగానికి 72 వేల కోట్ల రూపాయలు కెటాయించి వ్యవసాయ చరిత్రలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం గొప్ప మైలు రాయిగా నిలించిందన్నారు. విద్య, వైద్యం సంక్షేమానికి అధిక నిదులు కెటాయించి ప్రజా సంక్షేమానికి అభివృద్ధికి మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. హైదరాబాద్ నగరాభివృద్ధి కోసం 10 వేల కోట్ల రూపాయలు కెటాయించి ప్రపంచ నగరాలకు దీటుగా హైదరాబాద్ నగరాన్ని హైడ్రాగా విస్తరించి పెట్టుబడులకు కేరాఫ్‌గా నగరాన్ని తీర్చి దిద్దడం కోసం ముఖ్యమంత్రి చేస్తున్న కృషి ఎనలేనిదని ఆయన పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ సంక్షేమం కోసం దాదాపు 30 వేల కోట్లు కెటాయించడం చాలా హర్షణీయమని సబ్బండ వర్గాలకు అండగా ప్రజా ప్రభుత్వం ఉంటుందని మరోసారి రుజువు అయిందని అన్నారు. గత బడ్జెట్‌లో మహిళా సంక్షేమానికి గత ప్రభుత్వాలు వివక్ష చూపితే ఈ ప్రజా ప్రభుత్వం మహిళా సంక్షేమం వారి ఆర్థిక అభివృద్ధి కోసం అధిక నిధులు కెటాయించడం సంతోషదాయకమన్నారు. ఆరు గ్యారంటీలకు హామీ పత్రంగా ఈ బడ్జెట్ ఉందని, ఆర్భాటపు అంకెలు కాదు వాస్తవపు లెక్కల బడ్జెట్ ఇది అన్నారు. కేంద్రం వివక్ష గత ప్రభుత్వ ఆర్థిక విధ్వంసాల మధ్య తెలంగాణ ఆకాంఓలు నెరవేర్చేలా ఈ బడ్జెట్‌ను రూపొందించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి వర్గానికి, శాసనసభ్యులకు ఈ సందర్భంగా చిలుక మధు సూదన్‌రెడ్డి కృతజ్ఞతా అభినందనలు తెలియజేశారు.

# సీనియర్ జర్నలిస్టు, రంగారెడ్డి జిల్లా బ్యూరోపై హత్యాయత్నం

- సూర్య దినపత్రికలో జిల్లా బ్యూరోగా పనిచేస్తున్న గణేశ్
- శుక్రవారం తెల్లవారుజామున 4 గంటలకు ఘటన
- తెలివిగా తప్పించుకుని 100కు డయల్ చేసిన వైనం
- పోలీసుల అదుపులో రెండు కార్లు..?

హైదరాబాద్, మేజర్ న్యూస్ : సూర్య దినపత్రికకు చెందిన రంగారెడ్డి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ పై శుక్రవారం తెల్లవారుజామున హత్యాయత్నం జరిగింది. విశ్వసనీయ సమాచారం మేరకు రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం ముర్తుజాగూడ లో జర్నలిస్టు గణేష్ తన ఇంట్లో నిద్రిస్తుండగా శుక్రవారం తెల్లవారు జామున 4 గంటల ప్రాంతంలో అదే కాలనీకి చెందిన వ్యక్తి ఇంటి వద్దకు వచ్చి గేట్లు తన్నుతుండగా ఏవో శబ్దాలు వస్తున్నాయని గణేష్ ఇంటి బయటకు వచ్చాడు. ఎందుకిలా చేస్తున్నావ్ అని అతన్ని ప్రశ్నించే తరుణంలో మాటా మాటా అనుకుంటూ కాస్త రోడ్డు వరకు గణేష్ ను తీసుకెళ్ళాడు. సరిగ్గా అదే సమయానికి రోడ్డుపై కొందరు వ్యక్తులు ఇన్నోవా క్రిస్టా, కియా రెండు కార్లలో ఉన్నారు.ఆ వ్యక్తి వెంటనే ఆ కారువైపు పరుగు తీసి కారులో నుండి మారణాయుదాన్ని తీసుకుని గణేష్ పై దాడి చేసేందుకు ఆ వ్యక్తి ప్రయత్నించాడు. ఇదంతా పథకం ప్రకారం జరుగుతుందని గ్రహించిన గణేష్ అక్కడి నుండి పారిపోయే ప్రయత్నం చేశాడు. అదే సమయంలో స్థానికులు నిద్రలేచి బయటకు రావడంతో కార్లు తీసుకుని వారు అక్కడి నుండి పరారయ్యారు. ఈ విషయమై సీనియర్ జర్నలిస్టు గణేష్ 100 కి డయల్ చేయగా పోలీసులు రోడ్డుపై వెళ్తున్న కారును అదుపులోనికి తీసుకున్నట్లు సమాచారం. ఒక పథకం ప్రకారం ఇదంతా జరిగిందనీ, నన్ను చంపాలనుకున్న వారు ఎవరో ఇలా చేశారని గణేష్ అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులకు పిర్యాదు చేశారు.

★ సూర్య దినపత్రిక స్టాఫ్ రిపోర్టర్ గణేష్ పై దాడి చేసిన వారిని కఠినంగాశిక్షించాలి :టీయుడబ్ల్యూజే వికారాబాద్ జిల్లారంగారెడ్డి జిల్లా సూర్య స్టాఫ్ రిపోర్టర్ గణేష్ పై జరిగిన హత్యాయత్నంను వికారాబాద్ టీయుడబ్ల్యూజె-ఐజెయు జిల్లా అధ్యక్షుడు కె.శ్రీనివాస్ చారి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీధర్, జిల్లా కోశాధికారి కుమ్మరి రాఘవేందర్ లు శుక్రవారం ఒక సంయుక్త ప్రకటనలో ఖండిచారు. ఈ ఘటన పై ఉన్నత అధికారులు స్పందించి కఠిన చర్యలు తీసుకొని, బాధితుడికి న్యాయం చేయాలని కోరారు. నిజాలను నిర్భయంగా వెలుగులోకి తీసుకువచ్చే ఒక దినపత్రిక, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా, ప్రజల పక్షాన అక్షర జ్యోతిగా ముందుకు సాగుతున్న తెలుగు దినపత్రిక సూర్యలాంటి తెలుగు దినపత్రికలో పనిచేస్తున్న ఒక జర్నలిస్టుపై(జిల్లా ఇన్చార్జి)ఇలాంటి దాడి జరగడం పత్రికా స్వేచ్చను హరించడమే అని, ఈ దాడి వెనక ఎంతటి వారున్నా కూడా సహించేది లేదని,రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు అండగా ఉండాలని, ఇలా దాడికి పాల్పడిన సంఘటనపై సమగ్రంగా దర్యాప్తు చేపట్టాలని కోరారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు.

## ఆహ్ లే ఖైర్ ట్రస్ట్‌ను సందర్శించిన కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ శుక్రవారం హకీంపేట్‌లోని ఆహ్‌లే ఈ ఖైర్ ట్రస్ట్‌ను జమాతే ఈ ఆహ్‌లే హాదీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఈ ట్రస్ట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ట్రస్ట్‌కు నూతనంగా ఛార్జీ తీసుకున్న మోయిన్ చిచా ఏమ్మెల్యేతో ప్రత్యేకంగా ట్రస్ట్ చేపడుతున్న సేవా కార్యక్రమాల గురించి వివరించారు. మహిళలకు టైలరింగ్ శిక్షణ తరగతులనుకూడ నిర్వహిస్తున్నామన్నారు. హాకింపేట్‌వాసులకు కంప్యూటర్ తరగతులు,స్పోకెన్ ఇంగ్లీషు తరగతులను నిర్వహించేందుకు తగిన ప్రణాళికను తయారు చేస్తున్నట్లు ఆయన వివరించారు.

# విద్యకు బారాస పార్టీ పాడె కడితే కాంగ్రెస్ పార్టీ బొంద పెడుతుంది

● బడ్జెట్‌లో విద్యకు 25 శాతం కేటాయించాల్సిందే ● కార్పోరేట్ విద్యా నియంత్రణ జె.ఎ.సి చైర్మన్ చెన్నోజు శ్రీనివాసులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃకాంగ్రెస్ పార్టీ ఎన్నికల మెనిఫెస్టోలో విద్యకు 15 శాతం బడ్జెట్‌లో కేటాయిస్తామని వాగ్దానం చేసి గద్దె ఎక్కిన అనంతరం కేవలం 7.3 శాతం మాత్రమే అతి తక్కువ బడ్జెట్ కేటాయించడం హేయమైన చర్య అని కార్పోరే ట్ విద్యా నియంత్రణ జె.ఎ.సి చైర్మన్ చెన్నోజు శ్రీనివాసులు అన్నారు. కేటాయించిన అతి తక్కువ నిధులు ఉపాధ్యాయులకు జీతాలకు మాత్రమే సరిపోతాయని, కనీస వసతులు కల్పించకుండా తరగతుల వారిగా ఉపాధ్యాయులను నియమించకుండా ఉపాధ్యాయులకు జీతాలు మాత్రమే చెల్లిస్తే సరిపోతుందా విప్లవాత్మక మార్పులు అంటే ఇదేనా అని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బారాస ప్రభుత్వం ప్రభుత్వ విద్యకు పాడెగడితె కాంగ్రెస్ ప్రభుత్వం బొంద పెడుతుందని చెన్నోజు ఎద్దేవా చేశారు. ప్రతి ఏటా బడ్జెట్ కేటాయింపుల్లో 25 శాతం కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఏకకాలంలో 50 వేల కోట్లను కేటాయించి పాఠశాలల నుండి యూనివర్శిటీల వరకు అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చి దిద్దాలన్నారు. పదే పదే ముఖ్యమంత్రి మాట్లాడుతూ నేను బట్టి సర్కార్ స్కూల్‌లో చదివానని చెప్తున్నా రేపు తన మనవడిని ప్రభుత్వం స్కూల్‌లో చదివాస్తాడా అని ఆయన నిలదీశారు. టీఆర్ఎస్, కాంగ్రెస్ విద్యా విధానం తోడు దొంగల్లా ఉందన్నారు. 25 శాతం నిధులు కేటాయించి తరగతుల వారిగా ఉపాధ్యాయ ఖాళీలను ఏకకాలంఒ చేపట్టాలన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు అయినా ఏటా లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశ పెడుతున్న తరగతుల వారిగా టీచర్లు లేకపోవుట, విద్యార్దులకు టాయిలెట్ సౌకర్యం, కనీస వసతులు లేక పోవుట సిగ్గుచేటన్నారు. రేవంత్ విద్యపై చేసిన వాగ్దానాలపై కట్టుబడి ఉండాలని ఈ సందర్భంగా చెన్నోజు శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గాయకుడు బొట్టు రమేష్, చేపూరి చంద్రశేఖర్, సభావత్ శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# 28న మహంకాళి అమ్మ వారి బోనాల ఉత్సవం

## సాయంత్రం అమ్మ వారి పలహారపు బండి ఊరేగింపు

## ఆలయ కమిటి చైర్మన్ నీళ్ల అంజన్‌కుమార్



వనస్థలిపుర ం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం కాంప్లెక్స్‌లో సమీపంలోని శ్రీ మహంకాళీ అమ్మ వారి బోనాల పండుగ కార్యక్రమం ఈనెల 28వ తేదీ ఆదివారం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటి చైర్మన్, మాజీ కౌన్సిలర్ నీళ్ల అంజన్‌కుమార్‌గౌడ్ తెలిపారు. ఉత్సవ కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం 6 గంటలకు అమ్మ వారికి విశేష అభిషేకం, నూతన వస్త్రాలంకరణ, 9 గంటల నుండి అర్చనలు, అమ్మ వారికి బోనాల సమర్పణ, సాయంత్రం 6.30 గంటలకు ఆలయం నుండి అమ్మవారి పలహారపు బండి ఊరేగింపు వనస్థలిపురం పుర వీధుల్లో పోతురాజుల నృత్యాలు, డప్పు వాయిద్యాల కోలాహలంతో అమ్మ వారి ఆలయం చేరుకుంటుందని ఆయన తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మ వారి కృపకు పాత్రులు కావాలని ఈ సందర్భంగా అంజన్‌కుమార్‌గౌడ్ తెలిపారు.

# గుండె సమస్యలపై అవగాహన అవసరం

## – అపోలో హాస్పిటల్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీతా రెడ్డి – ప్రపంచంలోనే అతిపెద్ద ఇంటర్వెన్షనల్ కార్డియాలజీ కాన్ఫరెన్స్ ప్రారంభం



హైదరాబాద్, జూలై 26, 2024: గుండె సమస్యలపై అవగాహన కలిగి ఉండాలని ముఖ్య అతిథి అపోలో హాస్పిటల్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీతా రెడ్డి తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఇంటర్వెన్షనల్ కార్డియాలజీ కాన్ఫరెన్స్ ను శుక్రవారం హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో ఆమె ప్రారంభించారు. ఈ కాన్ఫరెన్స్ ను అపోలో హాస్పిటల్స్, కార్డియోవాస్కులర్ రీసెర్చ్ ఫౌండేషన్, (సీఆర్ఎఫ్) యూఎస్ఏతో కలిసి ఫ్యాక్ట్స్ ఫౌండేషన్ నిర్వహిస్తుంది. మూడు రోజుల ఈ 'టీసీటీ ఇండియా 2024' ఈనెల 28వ తేదీ వరకు జరగనుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గుండె సమస్యల నుంచి ఉపశమనానికి అనేక కొత్త పద్దతులు ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా అపోలో హాస్పిటల్ కార్డియాలజీ, క్లినికల్ రీసెర్చ్ డైరెక్టర్ డాక్టర్ ఏ శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ అతిపెద్ద ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టుల సదస్సు అన్నారు. దీనికి దేశ, విదేశాల నుంచి 400 మంది ప్రతినిధులు హాజరవుతున్నారన్నారు. గుండె సంబంధిత సమస్యలను ఎదుర్కొనేందుకు ఇంతవరకు అవసరమైన కార్డియాక్ సర్జరీకి అనేక ప్రత్యేక పద్ధతులు కలవన్నారు. ఇంటర్వెన్షనల్ కార్డియాలజీ రోగిని గాయం, అనారోగ్యం, మరణాల నుంచి కాపాడుతుందని తెలిపారు. గతంలో ధమనులు పూర్తిగా బ్లాక్ అయినప్పుడు తప్పనిసరిగా శస్త్రచికిత్స చేసేవారన్నారు. ఇప్పుడు బ్లాక్ అయిన ధమనులను క్లియర్ చేయడానికి ప్రత్యేక పద్ధతులు ఉన్నాయన్నారు. అలాంటి అనేక కొత్త పద్ధతులను ఈ సమావేశంలో ప్రదర్శించనున్నామని చెప్పారు. నిపుణులను ఒకచోట చేర్చే వేదిక ఇదన్నారు. ఈ వేదిక ద్వారా ప్రతినిధులు జ్ఞానాన్ని పొందవచ్చున్నారు. రోగులు త్వరగా కోలుకోవడానికి, సాధ్యమైనంత వరకు చౌకగా ఉండే తాజా పద్ధతులపై ప్రతినిధులకు అవగాహన కల్పించనున్నామని తెలిపారు. దేశ, విదేశాల నుంచి కార్డియాలజిస్టులు, కార్డియోథొరాసిక్ సర్జన్లతో కూడిన 1200 మంది ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయ్యారు. భారతదేశం నుంచి 100మంది, విదేశాల నుంచి 30 మంది అధ్యాపకులు ఇంటర్వెన్షనల్ కార్డియాలజీలో తాజా పురోగతులు ప్రతినిధులకు తెలియజేయనున్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో హేమోడైనమిక్స్, ఇంట్రాకోరోనరీ ఇమేజింగ్, కాల్షియం మేనేజ్‌మెంట్, టీఏవీఆర్, ఇతర కొత్త ఆవిష్కరణలు వంటి వివిధ ఇంటర్వెన్షనల్ టెక్నిక్‌లలో సెషన్‌లు ఉంటాయి. యూఎస్ఏ, జర్మనీ, ఆస్ట్రేలియా నుంచి తొమ్మిది ప్రత్యక్ష ప్రసార కేసులతో కేస్ ఆధారిత అభ్యాసాలు ఉంటాయి. భారతదేశంలోని వివిధ కేంద్రాల నుంచి 12 లైవ్ ఇన్ బాక్స్ కేసులు చూపించనున్నారు. దీంతో ఇది పాన్ ఇండియా నేషనల్ ఈవెంట్‌గా మారింది. లైవ్ కేస్‌ల తర్వాత లైవ్ కేస్ లెర్నింగ్ పాయింట్‌లు, ఇంటరాక్షన్‌లు, ఫ్యూచర్ ఆఫ్ స్ట్రక్చరల్ హార్ట్ ఇంటర్వెన్షన్స్ వంటి ఆసక్తికరమైన అంశాలతో లెక్చర్‌లు ఉంటాయి. హార్ట్ ఫెయిల్యూర్ మేనేజ్‌మెంట్‌లో కొత్త పరికరాలు పాత్రపై చర్చ, అక్యూట్ ఎంఐ కొత్త కెనడియన్ వర్గీకరణ, క్లినికల్ ప్రాక్టీస్‌లో దాని ఔచిత్యం, రక్తపోటు ఉన్న వారి జీవనశైలి, వైద్య చికిత్సలు తదితర ఉంటాయి. ఈ కార్యక్రమంలో కొలంబియా వాల్వ్ సెంటర్ కొలంబియా యూనివర్శిటీ మెడికల్ సెంటర్ యూఎస్ఏ కో–డైరెక్టర్, ప్రఖ్యాత జాతీయ, అంతర్జాతీయ అధ్యాపకులు డాక్టర్ సుశీల్ కుమార్ కొడాలి, కొలంబియా యూనివర్సిటీ మెడికల్ సెంటర్, న్యూయార్క్ – ప్రెస్బిటేరియన్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ అజయ్ జే కీర్తనే,కార్డియోవాస్కులర్ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ డైరెక్టర్, కొలంబియా యూనివర్సిటీ మెడికల్ సెంటర్, న్యూయార్క్–ప్రెస్బిటేరియన్ హాస్పిటల్ డాక్టర్ మార్టిన్ బీ లియోన్, కార్డియోవాస్కులర్ రీసెర్చ్ ఫౌండేషన్ న్యూయార్క్–ప్రెస్బిటేరియన్, కొలంబియా యూనివర్సిటీ మెడికల్ సెంటర్, న్యూయార్క్ ప్రెసిడెంట్, సీఈవో డాక్టర్ జువాన్ గ్రెనడా, అపోలో హాస్పిటల్స్, జూబ్లీ హిల్స్ సీనియర్ కన్సల్టెంట్ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఎం గోకుల్ రెడ్డి, నార్త్ షోర్ హాస్పిటల్, ఎన్ఎస్డబ్ల్యు, ఆస్ట్రేలియా డాక్టర్ రవినయ్ భిండి, యూనివర్సిటీ మెడికల్ సెంటర్ గ్రోనిన్జన్, నెదర్లాండ్స్ డాక్టర్ జొన్నా విక్రిజికొవాస్కా, యూనివర్సిటీ హార్ట్ సెంటర్ ఫ్రీబర్గ్, జర్మనీ డాక్టర్ మిరోస్లా ఫెరెన్క్, క్లివిల్యాండ్ యూనివర్సిటీ యూఎస్ఏ డాక్టర్ గిలిహెర్మె అట్టిజాని, మెడిట్రినా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ మాల్దీవులు డాక్టర్ ప్రతాప్ కుమార్, లాస్ రోబుల్స్ హాస్పిటల్, యూఎస్ఏ డాక్టర్ సాయిబల్ కర్, చాండ్లర్ రీజనల్ మెడికల్ సెంటర్, యూఎస్ఏ డాక్టర్ ఆశిష్ పెర్షాద్, ఎన్హెచ్చీ బంగ్లాదేశ్ డాక్టర్ ఫజిల్లా మల్లిక్,గట్టెసెజన్ నేషనల్ కార్డియోవాస్కులర్ సెంటర్, హంగేరి డాక్టర్ జీజా ఫోంటాస్ తదితరులు పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసికి బడ్జెట్‌లో అధిక నిధులు వెచ్చించడం శుభ పరిణామం – బానోత్ సుజాత నాయక్



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ లో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయడం పట్ల హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి మేయర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి కార్యాలయంలో నిర్వహించిన సంబరాలలో సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసి అనంతరం బాణాసంచా పేల్చి మిఠాయిలు పంచిపెట్టారు. రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మేయర్ తో పాటు కార్పొరేటర్లు కలిసి వెళ్లి ప్రత్యేకంగా కృాఎతజ్ఞతలు తెలిపినట్లు తెలిపారు. హైదరాబాద్ నగరం తెలంగాణ రాష్ట్రానికి గుండెకాయ లాంటిదని అన్ని జిల్లాల నుండి హైదరాబాద్ నగరానికి వచ్చి వెళ్తుంటారని, ప్రత్యేక శ్రద్ధ చూపి నిధులు మంజూరు చేయించినట్లు ఈ సందర్భంగా సీఎం తెలిపినట్లు తెలిపారు. హస్తినాపురం డివిజన్ కు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయించి డివిజన్ ను ఆదర్శ వంతమైన డివిజన్ గా తీర్చిదిద్దుటకు కృాఎషి చేస్తానని తెలిపారు.

# దేవరంపల్లి గ్రామంలో గల సర్వే నెం.149లోగల 8.16ఏకరాల స్థలానికి పట్టా పాస్ బుక్కులు జారీ చేసి ఆదుకోండి : బాధితులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట మండలం దేవరంపల్లి గ్రామంలో సర్వే నెం.149లోగల 8.16 ఏకరాల వ్యవసాయ భూమికి సంబంధించిన పట్టా పాస్ బుక్కులు మంజూరుచేసి,తమకు తగిన న్యాయం చేయాలంటూ బాధితులు కె. రాంచందర్,కిష్టయ్యలు మండల తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు వారు మాసబ్‌ట్యాంక్‌వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తమ భూమికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. గత నాలుగు తరాలుగా తమ పెద్దలు 8.16 ఏకరాల స్థలంలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని, 1965సంవత్సరంలో కొనుగోలు చేసి ఉర్దులో పత్రాలను రాయించుకోవడం జరిగిందన్నారు. తమ స్థలానికి సంబంధించి పట్టా పాస్ బుక్కులు అందజేయాలని తాము పలుమార్లు మండల తహసిల్దార్, జిల్లా కలెక్టరు కార్యాలయాలచుట్టూ తిరిగినప్పటికి తమకు ఏమాత్రం న్యాయం జరుగడంలేదన్నారు. కొంత మంది వ్యక్తులు అదునుచూసి,తమ స్థలాన్ని కాజేసేందుకు పాస్‌బుక్కులను తయారుచేసుకుంటున్నట్లు తమకు తెలిసిందని, తాము భూమి కట్ని పన్ను రసీదులు,పహానీలుకూడా ఉన్నాయని, తగిన విచారణ జరిపి,తమ పేరుపై పట్టాచేసి, పాస్‌బుక్కులను అందజేసి తగిన న్యాయం చేయాలని వారు జిల్లా కలెక్టర్‌కు విన్నవించుకుంటున్నారు.

PUBLIC NOTICE
IN THE COURT OF HON'BLE
THE II ADDL.CHIEF JUDGE,
CITY CIVIL COURTAT:
HYDERABAD
O.S.No. 293 OF 2024

Between:
Smt. SampadaGajre, W/o. Sri. R.V. Krishna Murthy,D/o. Late. Sri. Arvind Gajre @ Arvind Gajare, Aged about 49 Years, Occ: Advocate, R/o. H. No. 4-5-765/766, Near Health League, Badichawdi, Hyderabad - 500 027. ...Plaintiff

AND

1. The Greater Hyderabad Municipal Corporation, Rep.by its Commissioner, Tankbund, Hyderabad.
2. The Tahsildar, Nampally Mandal, Hyderabad
3. All Concern ... Defendants

To
Whomsoever it may concern.
This is to inform General Public that theabovePlaintiff filed the above suit for Declaration of Legal Heir that Plaintiff isthe only legal heir of Late. Sri. Arvind Gajare @ Arvind GajreFatherof Plaintiffdied on 12.02.2006.Any person or persons having any objection in the matter he/she/they may appear before the above court on 20.08.2024 at 10.30 AM and put forth his/her/their claims/objections. Failing which the matter will be proceed as per law.

//By order of the court//
Sri A. Sanjay
Y. Shailarchana
Advocates,Hyderabad

IN THE COURT OF THE ADDL.
JUNIOR CIVIL JUDGE: R.R. DIST.
AT:HAYATHNAGAR
0.S. No. 533 OF 2024

Between
Maregounl Narasimha, Late Maregouni Shankaraiah, aged about 57 years, Occupation : Labour, R/o H. No. 4-B, Koheda Village, Abdullapurmet Revenue Mandel, Range Reddy District - 501 511, T.S. & Another, ...Plaintiffs

AND

1. The Tahsildar Abdullapurmet Revenue Mandel, Ranga Reddy District.
2. All concerned. ...Defendants

To,
All concerned
Know all men by these presents that the plaintiffs Maregouni Narasimha & other had filed the above suit against the Abdullapurmet Revenue Mandal, Range Reddy District and All Concerned for Declaring them as Legal Heirs of deceased Late Maregouni Shamantha. Vide O.S. No. 533 of 2024 on the file of the Principal Junior Civil Judge, Ranga Reddy District at Hayathnagar and the same is posted to 08.08-2024. So, all concerned people are hereby informed that if they got any interest or objection regarding the above case, they may appear before above said Hon'ble court.

AKKI SHEKAR
Advocate

# కార్గిల్ యుద్ధ విజయోత్సవాన్ని ప్రతిబింబిద్దాం

- భారతదేశ వీర సైనికుల త్యాగాలను స్మరించుకుందాం
- భారత రక్షణ రంగాన్ని ప్రైవేటు పరం చేసే 'అగ్నిపథ్' పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి
- ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర సమితి






హైదరాబాద్, మేజర్ న్యూస్: 1999 నాటి కార్గిల్ యుద్ధంలో పాకిస్తాన్ దళాలపై సాధించిన విజయాన్ని కాంక్షిస్తూ, భారతదేశ వీర సైనికుల త్యాగాలను స్మరించుకుందాం పేరుతో అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర సమితి సమితి ఆధ్వర్యంలో,శుక్రవారం రోజు ట్యాంక్ బండ్ వద్ద యుద్ధ ట్యాంక్ ముందు ఉగ్రవాదం నశించాలి, లాంగ్ లివ్ ఇండియన్ ఆర్మీ అంటూ నినాదాలు చేస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర లు మాట్లాడుతూ,1999 నాటి కార్గిల్ యుద్ధంలో పాకిస్తాన్ దళాలపై సాధించిన విజయాన్ని స్మరించుకోవడానికి భారతదేశం ప్రతి సంవత్సరం జూలై 26వ తేదీన కార్గిల్ విజయ్ దివస్ ను జరుపుకుంటామని అన్నారు. భారత సాయుధ బలగాల ధైర్యసాహసాలకు, ధైర్యానికి, త్యాగాలకు నివాళులర్పిచడం ప్రతి పౌరుడి బాధ్యతని వారు ఉద్ఘటించారు. జమ్మూ, కాశ్మీర్ లోని కార్గిల్ జిల్లాలో భారత నియంత్రణలో ఉన్న భూభాగంలోకి పాకిస్తానీ దళాల చొరబాటు కార్గిల్ యుద్ధాన్ని తీవ్రతరం చేశారన్నారు. శత్రు దళాల దాడికి ప్రతీకారంగా, చొరబాటుదారులను వెనక్కి నెట్టి, వ్యూహాత్మక స్థానాలను తిరిగి పొందేందుకు భారత సైన్యం 'ఆపరేషన్ విజయ్ ' ప్రారంభించిందని, దాదాపు 3 నెలల యుద్ధం తర్వాత జూలై 26,1999 నాటికి భారత బలగాలు కార్గిల్ సెక్టార్ నుండి చొరబాటు దారులను విజయవంతంగా తరిమికొట్టాయన్నారు. నాటి నుండి మన సైనికుల త్యాగాలను పురస్కరించుకుని భారతదేశం ఈ కార్యక్రమాన్ని 'కార్గిల్ విజయ్ దివస్'గా జరుపుకుంటోందన్నారు. అగ్నిపథ్ పథకం నిప్పులబాట పథకమని విమర్శించారు. స్వాతంత్ర్య వచ్చి 75 ఏళ్లు గడచినా ఆర్మీ అభ్యర్థుల పట్ల పాలకులు కనబరుస్తున్న తీరు బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సైనికుల పట్ల నిర్లక్ష్యం కనబర్చడం బాధాకరమని అన్నారు. సైనికులకు దీర్ఘకాలిక ఉపాధి కల్పించడం వల్ల వారు దేశానికి అంకిత భావంతో పని చేసే బాధ్యతను ఎంచుకుంటారని పేర్కొన్నారు. కానీ మోడీ విధానాలు సైనికుల త్యాగనిరతిని దెబ్బతీసేలా ఉన్నాయన్నారు. ఆర్మీలో పెన్షన్ల భారం అంటూనే కాషాయ మత చాందస విధానాలకు అనుసరించే కుటిల ప్రయత్నాలలో భాగమే ఈ అగ్నిపథ్ నియామక ప్రక్రియని వారు అన్నారు. గతంలో సైనిక ఉద్యోగమంటే దేశభక్తితో కూడుకున్నదని ,డ్యూటీ లో మరణిస్తే అది వీరమరణం అవుతుందని, రిటైర్మెంట్ తర్వాతి జీవితానికి భరోసా వుంటుందనే నమ్మకంతో సంవత్సరానికి 75 వేల మంది యువత సైన్యంలో చేరేవారు. అలాంటి ఆలోచనలకు పూర్తిగా భిన్నమైంది ఈ అగ్ని పథ్ పథకమన్నారు. అమెరికాలో అమలవుతున్న వాలంటరీ టూర్ ఆఫ్ డ్యూటీ (నిర్దిష్ట ప్రాంతంలో నిర్దిష్ట సైనిక సేవలు) అనే విధానం నుండి ఈ అగ్ని పథ్ పథకాన్ని రూపొందించారని ఆరోపించారు. ప్రస్తుతం నిరుద్యోగ సైన్యానికి వీరు అదనంగా తోడవుతారు. ఇప్పుడు సైన్యంలోకి కూడా ఈ రోగం విస్తరించిందని. పౌర జీవితంలో రగిల్చే మత విద్వేషాలను మరింత పెంచి పోషించేందుకు సైనిక రంగానికి కాషాయ రాజకీయాలు విస్తరిస్తున్నాయన్నారు. సైన్యంలోకి ప్రవేశ పెట్టిన కాంట్రాక్టీకరణ,కాషాయీకరణ విధానాలను అడ్డుకోవడం దేశ పౌరులందరి కర్తవ్యమని వారు పిలువునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి. సత్య ప్రసాద్, శ్రీమాన్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆర్. బాలకృష్ణ, హైదరాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహమూద్, రాష్ట్ర నేతలు మాజీద్ అలీ ఖాన్,రాజ్ కుమార్, శేఖర్, వంశీ, అనీల్ కుమార్, బాలు, మహేష్, మురళి, కిరణ్, ధీరజ్, కృష్ణ, మురళి తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఎండిఏలో అంగరంగ వైభవంగా

# బంగారు మైసమ్మ బోనాలు

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న సెక్రటరీ చంద్రయ్య





హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): అమీర్పేటలో హెచ్ఎండిఏ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం రోజు బంగారు మైసమ్మ బోనాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సెక్రటరీ చంద్రయ్య పాల్గొన్నారు. హెచ్ఎండిఏకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పేరు వినపడుతుందంటే దానికి ముఖ్యంగా ఉద్యోగుల పాత్ర చాలా ఉంది. హెచ్ఎండిఏకు వరల్డ్ గ్రీన్ సిటీ అవార్డు వచ్చింది. ఈ కార్యక్రమానికి అర్బన్ ఫారెస్ట్ ఏడి రిటైర్డ్ విశ్వప్రసాద్ మాట్లాడుతూ... అమ్మవారి పండుగ ప్రకృతితో ముడిపడి ఉన్నది. ప్రకృతి అంటేనే అమ్మవారు అన్నారు. మొక్కల పెంపకం ఉద్యానవనాలు ఏర్పాటు చేయడంలో హెచ్ఎండిఏ ఉద్యోగుల పాత్ర చాలా ఉందన్నారు, అదేవిధంగా హెచ్ఎండిఏ లో చాలా కాలం నుంచి ఉద్యోగుల నియామకాలు జరగడం లేదని ,అందువలన హెచ్ఎండి ఉన్న ఉద్యోగులపై పని పని భారం పెరుగుతుందని కావున మేనేజ్మెంట్ ఉద్యోగ నియామకాలను చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి హెచ్ఎండిఏ డైరెక్టర్ విద్యాధర్, చీఫ్ ఇంజనీర్ సిహెచ్. పరంజ్యోతి. డీఎస్పీ జానకి రామ్ రెడ్డి ,సిపిఓ సత్యనారాయణమూర్తి చీఫ్ ఎకౌంట్ ఆఫీసర్ విజయలక్ష్మి, ఈవో వీరారెడ్డి, ఓఎస్డి చంద్రారెడ్డి, హానేరబుల్ చైర్మన్ పద్మాచారి, తెలంగాణ ఉద్యోగుల సంఘం సెక్రెటరీ, శ్రీనివాస్ రెడ్డి, సెక్రటేరియట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ,బంగారు మైసమ్మ బోనాల పండగ కార్యక్రమాన్ని హెచ్ఎండిఏ తెలంగాణ ఉద్యోగ సంఘం నాయకులు విజయకుమార్ అధ్యక్షులు, శ్రీనివాస్ జనరల్ సెక్రెటరీ, సుధీర్ కుమార్ ,రమేష్ చరణ్, రామచందర్, అరవింద్, వెంకటరావు, మరియు రిటైర్డ్ ఉద్యోగులు గోపాలరావు, కుమారస్వామి కృష్ణమూర్తి పాల్గొన్నారు.

## బోనాల పండుగకు విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయాలి

### కార్పొరేటర్ భానోత్ సుజాత నాయక్



కర్మన్ ఘాట్ మేజర్ న్యూస్ :బోనాల పండుగ సందర్భంగా డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలో విద్యుత్ లైట్లు ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్ తెలిపారు .అందులో భాగంగా శుక్రవారం కాలనీలో లైట్లు వేసేందుకు లైట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్క కాలనీలో చీకటి ఉండకుండా విద్యుత్ కాంతులు వెలిగే విధంగా లైట్లు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ ఎలక్ట్రికల్ జగన్నాథం,ఇంజనీరింగ్ ఏఈ హేము నాయక్ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కృష్ణానగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు యాదగిరి, హనుమాన్ నగర్ ప్రధాన కార్యదర్శి ,శ్రీకాంత్ రెడ్డి ,అరుణ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పి.జె.ఆర్ ఫౌండేషన్ స్కూల్ విద్యార్థులకు బ్యాగుల పంపిణీ



హైదరాబాద్, మేజర్ న్యూస్: ఖైరతాబాద్ నియోజకవర్గంలోని సోమాజిగూడ డివిజన్ ఎం.ఎస్. మక్త రైల్వే గేట్ వద్ద గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పి.జే.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పీ.జె.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పి విజయ రెడ్డి విద్యార్థులకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. కార్యక్రమంలోమాజీ కార్పొరేటర్ ఎస్కే షరీఫ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పాలమారి కళావిపంచి వారి నిర్వహణలో ఫిలిం –డెవలప్ మెంట్ వారి సౌజన్యంతో శ్రీత్యాగరాయ గాన సఖ కళా ప్రాంగణంలో సత్యహరిశ్చంద్రియము పూర్తి నాటకము ప్రదర్శించారు. ఈ నాటక ప్రదర్శన జనరంజకంగా జరిగింది. హరిశ్చంద్రుడుగా మున్నంగి ప్రభు దయాకర్, నక్షత్రకుడుగా మున్నంగి జగన్, కాలకేశికుడుగా జయరాం, లోహిత్రుడుగా హరిశికేష్, చంద్రమతిగా . బి. విజయరాణి నటించి ప్రేక్షకుల మన్ననలను పొందారు. నాగేశ్వరరావు, సంగీత సారధ్యంలో నాటకం. జనరంజకంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో మాజి నాటక అకాడమీ చైర్మన్ సమ్మడి గోపాలకృష్ణ, తడిక మల్ల రామచందర్రావు, కోట్ల హనుమంతరావు, ఆకుల సదానందం తదితరులు పాల్గొన్నారు.



బోనాల పండుగను పురస్కరించుకొని ఉదయ్ నగర్ లో గల శ్రీ శ్రీ శ్రీ కట్ట మైసమ్మ దేవాలయంలో అమ్మవారికి పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి పి విజయ రెడ్డి .
కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతో పాటు, బస్తీ వాసులు, మహిళలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**మేజర్ న్యూస్/ హైదరాబాద్**

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బీసీ నేతలు

▶▶ బడ్జెట్‌లో బీసీలకు రూ. 9200 కోట్ల కేటాయింపులు హర్షణీయం ▶▶ జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద రేవంత్ రెడ్డి చిత్రపటంతో బీసీ నేతల హంగామా.. ▶▶ బీసీల పక్షపాతిగా నిలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం ▶▶ బీసీ కుల గణన కోసం అసెంబ్లీలో తీర్మానం చేసిన చరిత్ర రేవంత్ రెడ్డిది ▶▶ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు గండి చెర్వు వెంకన్న గౌడ్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : బీసీల సంక్షేమం కోసం బడ్జెట్లో రూ. 9200 కోట్లు కేటాయించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు గండి చెర్వు వెంకన్న గౌడ్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. శుక్రవారం బషీర్బాగ్ చౌరస్తాలోని జగ్జీవన్ రామ్ విగ్రహం ఎదుట జరిగిన ఈ కార్యక్రమంలో గండి చెరువు వెంకన్న గౌడ్ బీసీలను ఉద్దేశించి మాట్లాడారు... బీసీలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటారని అన్నారు. ఏ కాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసి నిజమైన రైతు ప్రభుత్వంగా కాంగ్రెస్ పార్టీ నిలిచిందని కొనియాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అరచేతిలో వైకుంఠం చూపుతూ సాగించిన పదేళ్ల పాలనలో బీసీలు, రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకున్నారని ధ్వజమెత్తరు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రుణమాఫీ రైతుల వడ్డీలకు కూడా సరిపోలేదని ఎద్దేవా చేశారు. కెసిఆర్ బీసీలకు రూ. 6000 కోట్ల బడ్జెట్ కేటాయించి, చేసిన ఖర్చు శూన్యమని వాపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ గురుకులాలకు సైతం బడ్జెట్లో కేటాయింపులు చేయడం హర్షనీయమన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన బీసీ కులగనన కోసం అసెంబ్లీలో తీర్మానం చేసిన చరిత్ర రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్నిదని కొనియాడారు. చట్టబద్ధత కోసం కూడా ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వంగా కాంగ్రెస్ నిరూపించుకొనదని చెప్పారు. రేవంత్ రెడ్డి బీసీల సంక్షేమం కోసం పథకాలు ప్రవేశపెడుతూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నాడని అన్నారు. బీసీలకు అండగా నిలబడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి, రేవంత్ రెడ్డికి తామంతా అండగా నిలుస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గాధగోని మహేష్, ఉపాధ్యక్షుడు నేరేటి మలేషియాదవ్ ,గుర్రాల పరమేష్, ఈర్ల లింగస్వామి యాదవ్, కృష్ణ ,గణేష్, నకిరేకంటి అజయ్ కుమార్, శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్ ఈస్ట్‌లో నిర్మాణ రంగానికి అనుకూల అవకాశాలు : ఐజిబిసి శేఖర్ రెడ్డి

ఎల్ బి నగర్, మేజర్ న్యూస్ :గ్రేటర్ ఈస్ట్ లో నిర్మాణ రంగానికి అనుకూల అవకాశాలు ఉన్నాయని ఐ జి బి సి శేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆర్కే పురం లోని టిఎన్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో గ్రేటర్ ఈస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ యూత్ వింగ్ లాంచింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిధి లుగా ఐజిబిసి సి.శేఖర్ రెడ్డి, తెలంగాణ బిల్డర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు ప్రభాకర్ రావు ,సాగర్, క్రెడాయ్ ఈసీ మెంబర్ మురి శెట్టి శ్రీనివాస్ లు హాజరు అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్మాణ రంగంలో కొత్తగా వస్తున్న సెకండ్ జనరేషన్ వారికి యూత్ వింగ్ లాంచ్ ద్వారా అనేక విషయాలు తెలుసుకొని నిర్మాణ రంగంలో వస్తున్న మార్పులు కనుగుణంగా వారు కష్టపడితే మంచి ఫలితాలు ఉంటాయని అన్నారు. అతి తక్కువ ధరలోనే నాణ్యమైన నిర్మాణాలు వినియోగదారులకు అందించేందుకు ఇలాంటి ప్లాట్ఫారం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. నిర్మాణ రంగంలోకి కొత్తగా వచ్చే వారికి సిమెంట్, స్టీల్ లాంటి ధరలు తేడాలో వ్యత్యాసం ఉండి నష్టపోకుండా ఉండేందుకు ఈ యూత్ వింగ్ లాంచ్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఒకరి అనుభవాలు మరొకరు పంచుకునేందుకు ఈ




ప్లాట్ఫారం తోడ్పడుతుందని తెలిపారు. అనంతరం యూత్ వింగ్ అధ్యక్షునిగా టి విక్రమ్, జనరల్ సెక్రటరీగా మేఘన, ట్రెజరర్ గా అక్షయ్ సాదును ఎన్నుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రేటర్ ఈస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ చైర్మన్ టిఎన్ఆర్ గ్రూప్ టి నరసింహారావు, అధ్యక్షుడు మారం సతీష్ కుమార్, జనరల్ సెక్రెటరీ మల్యాజ్గిరి రవీంద్ర కుమార్, ట్రెజరర్ పి ఉపేందర్, ఉపాధ్యక్షులు బి. పాండురంగారెడ్డి, ఎం శ్రీకాంత్, సి శ్యామ్ కిరణ్, సత్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాస్టర్ ఆఫ్ డవలప్ మెంట్ ఎక్సలెన్స్ అవార్డు -2024”ను సొంతం చేసుకున్న అన్వితా గ్రూప్

-శృతి హాసన్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న అన్విత ఎండి అచ్యుతరావు బొప్పన

-రియాల్టీ దిగ్గజ ప్రముఖుల సమక్షంలో అవుట్ లుక్ బిజినెస్ స్పాట్ లైట్ రియాల్టీ అవార్డుల పంపిణీ




సోమాజిగూడ/మేజర్ న్యూస్: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ తో పాటు డల్లాస్, దుబాయ్ లలో నిర్మాణ రంగంలో గణనీయంవైన విజయాలు నమోదు చేస్తున్న అన్వితా గ్రూప్ మరో అరుదైన రికార్డును సొంతం చేసుకుంది. అవుట్ లుక్ బిజినెస్ స్పాట్ లైట్ రియాల్టీ అవార్డుల కార్యక్రమంలో మాస్టర్ ఆఫ్ డవలప్ మెంట్ ఎక్సలెన్స్ అవార్డు 2024ను సొంతం చేసుకుంది. హైదరాబాద్ హోటల్ తాజ్ కృష్ణ వేదికగా శుక్రవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రముఖ సినీ కథానాయిక శృతి హాసన్ చేతుల మీదుగా అన్వితా గ్రూపు ఎండి అచ్యుత రావు బొప్పన ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా రియల్ ఎస్టేట్ ఇండస్ట్రీలో నూతన అవిష్కరణల స్వీకరణ అనే అంశంపై జరిగిన చర్చలో అచ్యుతరావు బొప్పన మాట్లాడుతూ నూతనత్వాన్ని స్వాగతిస్తూ అంతర్జాతీయ పోకడలకు అనుగుణంగా మార్పుకు సిద్ధం కావాలన్నారు. వినియోగదారుని ఆసక్తికి అనుగుణంగా భవన నిర్మాణాలు సాగినప్పుడు మంచి ఫలితాలు ఉంటాయన్నారు. అన్వితా గ్రూపు రానున్న కాలంలో కోటి చదరపు అడుగుల విస్త్రీర్ణాన్ని వినియోగదారులకు అందుబాటులోకి తీసుకు రానుందని వివరించారు. చర్చలో హానర్ హోమ్స్ డైరెక్టర్ స్వప్న కుమార్, నీమ్స్ బోరో గ్రూపు ఎండి కృష్ణ భగవాన్ పాల్గొన్నారు. అవుట్ లుక్ బిజినెస్ ఎడిటర్ సుచేతనా రాయ్ కీలకోపన్యాసం చేయగా, అన్విత్రా గ్రూపు డైరెక్టర్లు సరిత కాకర్ల, అనూప్ బొప్పన, అన్విత బొప్పన తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గోల్కొండ కోటలో గల శ్రీజగదాంబిక మహంకాళి అమ్మవారికి ఆరో బోనం సమర్పణ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గోల్కొండ కోటలోని శ్రీజగదాంబిక మహంకాళి అమ్మవారి ఆరో బోనం కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ఈ పూజ కార్యక్రమానికి జంట నగరంనుంచేగాక,శివారు ప్రాంతాలనుంచికూడ భక్తులు భారీగా తరలివచ్చి, అమ్మవారికి సాక,బోనాలను సమర్పించి, తమ మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఆలయంలో కుంకుమార్చన,హోమంతోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తులకు ఏలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రీనివాసరాజు కోవెల, ఉత్సవ తాత్కలిక కమిటీ చైర్మన్ అర్వింద్ మహేష్‌కుమార్,ఆలయ ప్రొఫెషనల్ వర్కర్స్ అధ్యక్షులు సాయిబాబా చారి,గోల్కొండ కోట శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి సేవా సమితి విశ్వకర్మ అధ్యక్షులు శ్రీకాంత్‌చారి,మహంకాళి అమ్మవారి పూజారి సురేష్ చారి,శివచారి,విజయ్ ,వినోద్,నవీన్, ఆశోక్,శివశంకర్,రేణుక పాల్గొన్నారు.

# మలక్‌పేట్ ప్రభుత్వ అంధ బాలికల హాస్టల్ వార్డెన్ సస్పెండ్-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మలక్‌పేట్‌లోని ప్రభుత్వ అంధ బాలికల పాఠశాలలో 8 సంవత్సరాల అంధ బాలికపై అత్యాచారం జరిగిందనే ఆరోపణ ప్రసాద మాధ్యమాలల్లో వచ్చిన నేపథ్యంలో, ఈ ఘటనపై నిజ నిర్ధారణ,పూర్తి విచారణచేసి నివేదికను ఇవ్వడానికిగాను ఒక ఉన్నత స్థాయి కమిటీలో ముగ్గురు సభ్యులతోకూడిన జాయింట్ కమిటీని ప్రభుత్వం నియమించిందని హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఈ జాయింట్ కమిటీలో చైర్మన్‌గా వికలాంగుల సాధికారత శాఖ డైరెక్టర్,కమీషనర్ బి. శైలజా,కమిటీ సభ్యులుగా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి డి. ఆశన్న,వికలాంగుల సాధికారత శాఖ సహాయ సంచాలకులు ఏ. రాజేందర్‌ను నియమించడం జరిగిందన్నారు. ఈ కమిటీ ఆధారంగా తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. 8సంవత్సరాల అంధ బాలికపై అత్యాచారం జరిగినట్లు ప్రసార మాధ్యమాల్లో వచ్చిన సంఘటనపై మలక్‌పేట ఇన్‌ఛార్జీ వార్డెన్ బి. స్వప్నను సస్పెండ్ చేయడం జరిగిందని జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి తెలిపారు.

# నాగార్జున ది నెక్స్ట్ జెన్‌లో ఘనంగా శాకాంబరీ వేడుకలు



కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్: చంపాపేట డివిజన్ పరిధి గాయత్రి నగర్ చౌరస్తాలోని నాగార్జున ది నెక్స్ట్ జెన్ స్కూల్లో శుక్రవారం శాకంబరీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రకరకాల కూరగాయలతో అలంకరించిన అమ్మవారి రూపం విశేషంగా ఆకట్టుకుంది. పూజా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నాగార్జున విద్యా సంస్థల చైర్మన్ గుమ్మకొండ విఠల్ రెడ్డి మాట్లాడుతూ పండ్లు, కూరగాయలు ప్రకృతి మానవాళికి అందించిన గొప్ప వరం అని అన్నారు. పండ్లు కూరగాయలలోని పోషక విలువలపై చిన్నారులకు అవగాహన కల్పించడానికి ప్రతి ఏడాది ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. చిన్నారులు జంక్ ఫుడ్ కు అలవాటు పడకుండా ప్రకృతి సిద్ధమైన, అన్ని పోషకాలతో సమతుల్యమైన ఆహారాన్ని తీసుకునే విధంగా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని విఠల్ రెడ్డి సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కె. రవీందర్ రెడ్డి, ఇన్చార్జులు రూప, జ్యోతి, సరిత, మాధురి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా గోషామహల్ బోనాల సంబరాలు



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ఃప్రత ఏటా గోషామహల్ పరిసర బస్తీ ప్రజలు బుధవారం రోజున బోనాల ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. అందులో భాగంగా ఈసారికూడ బుధవారం రోజు స్థానిక ప్రజలు సామూహికంగా స్థానికంగానున్న అమ్మవారి దేవాలయాలు అయిన శ్రీదుర్గా మాత,చాక్నావాడి దుర్గామాత,చాక్నావాడి గండి మైసమ్మ దేవాలయం,చాక్నావాడి సాథ్ మందిర్,దుర్గామాత దేవాలయం, ఉజిలి మహంకాళి దేవాలయం, మాల్ మైసమ్మ దేవాలయాల్లో స్థానిక ప్రజలు అమ్మవారికి సాకవేసి, సామూహికంగా బోనాలు సమర్పించి,తమ మొక్కుబడులు తీర్చుకున్నారు. గురువారం రోజు ఫలహార బండ్ల ఊరేగింపు కార్యక్రమం అంగరంగ వైభవంగా కొనసాగింది. ఈ సందర్భంగా పోతరాజుల విన్యాసాలు,నృత్యాలు అందరిని ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా హజారి భవన్‌వద్ద సంఘ సేవకుడు జి.లక్ష్మణ్‌రావు ప్రత్యేకంగా స్వాగత వేదికను ఏర్పాటుచేసి, ఫలహార బండ్లకు,బోనాల నిర్వాహకులకు ఘనంగా సత్కరించారు. అంతేగాక బోనాల ఉత్సవాల సందర్భంగా పోలీసు బందోబస్తును నిర్వహించిన షాహినాయత్‌గంజ్ పోలీసు అధికారులను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు.

# కార్గిల్ యుద్ధం భారతీయుల గుండెల్లో నిలిచిపోతుంది

## కార్గిల్ విజయ్ దివస్ 25 ఏళ్లు సందర్భంగా భారీ ర్యాలీ






హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కార్గిల్ యుద్ధం భారతదేశ చరిత్ర ఉన్నంతవరకు గుర్తుండిపోయే యుద్ధమని కస్తూర్బా గాంధీ డిగ్రీ మరియు పీజీ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.రాజేశ్వరి అన్నారు. తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో సికింద్రాబాద్లోని మారేడ్పల్లిలోని కస్తూరిబా గాంధీ డిగ్రీ మరియు పీజీ మహిళా కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ టీ బెటాలియన్ విద్యార్థినులతో శుక్రవారం కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా ఏర్పాటుచేసిన ర్యాలీలో ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. భారత సైనికుల త్యాగాలను భారతదేశ ప్రతి పౌరుడు గుర్తించుకోవాలని పిలువునిచ్చారు. ఎన్సిసి ఆఫీసర్ మేజర్ డాక్టర్ డి. జయ సుధ మాట్లాడుతూ.. కార్గిల్ విజయ్ దివస్ జూలై 26న భారతదేశ సైన్యం పాకిస్తాన్ సైన్యంపై విజయం సాధించిన దానికి గుర్తుగా నిర్వహించడం మనందరి కర్తవ్యం అన్నారు. సుమారు 500 మంది భారత జవాన్లు అమరవీరులయ్యారని , కార్గిల్ యుద్ధంలో అమరులైన పౌరుల జ్ఞాపకార్థం కార్గిల్ వార్ మెమోరియల్ ను లడక్ సమీపంలోని ద్రాస్ టౌన్ లో ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. .ఆర్మీ సుబేదార్ ఎం కె సింగ్ ప్రసంగిస్తూ.. పాకిస్తాన్ ఆక్రమించిన అన్ని ప్రాంతాలను భారత్ తన ఆధీనంలోకి తీసుకున్నాక 26 జూలై 1999లో యుద్ధం ముగిసిందని, భారత త్రివర్ణ పతాకాన్ని ఈ సందర్భంగా ఎగిరి వేసిందని చెప్పారు. అందుకే జూలై 26ను కార్గిల్ విజయ్ దివస్గా మన దేశ ప్రజలందరం జరుపుకుంటామని అన్నారు. లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ రాయల్ డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ లయన్ ..గోపిశెట్టి ప్రమోద్ మాట్లాడుతూ.. కార్గిల్ విజయ్ దివస్ ప్రతి భారతీయునీ హృదయంలో దేశభక్తి జ్వాలలను వెలిగిస్తుందని కీర్తించారు. మనది ఐక్యమైన జాతి అని గుర్తు చేశారు. సైనికుల వల్లే దేశ ప్రజలు సురక్షితంగా ఉంటారని ,భారత సైనికుల సేవలను మరవరానిదని వివరించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ 1 టి బెటాలియన్ విద్యార్థినులు, లెక్చరర్స్ అధిక సంఖ్యలో ప్లకార్డులు చేతబట్టి ర్యాలీలను నిర్వహించారు. జాతీయ జెండాలతో యుద్ధంలో వీరమరణం పొందిన జవాన్లకు జోహార్ అంటూ నినదించారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ చైర్మన్ నరోత్తం రెడ్డి, కార్యదర్శి ఫహిముద్దీన్ ,ఎన్సిసి బెటాలియన్ హల్దార్ జితేందర్ తివారి ,కుమారి కోకిల ,కుమారి అనుజ్ఞ ,కుమారి మహిమ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# నగర బడ్జెట్ కేటాయింపులపై మేయర్‌తో కార్పొరేటర్ సంబరాలు

- మేయర్ విజయలక్ష్మికి స్వీట్లు తినిపించిన కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్
- మహానగర అభివృద్ధి పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధిని కీర్తిస్తున్నాం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నగర ప్రజలు రుణపడి ఉంటారు

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : మహానగర అభివృద్ధికి బడ్జెట్లో రూ.10 వేల కోట్లు కేటాయించి తమ చిత్తశుద్ధిని నిరూపించుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క మల్లుకు నగర ప్రజలంతా రుణపడి ఉంటారని కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం కార్పొరేటర్, జిహెచ్ఎంసి కార్యాలయం ఎదుట మేయర్ విజయలక్ష్మి ,డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ లకు స్వీట్లు తినిపించి తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. కార్యకర్తలు , అభిమానులు బాణాసంచా కాల్చి సంబరాలు జరిపారు. కాంగ్రెస్ పార్టీ జిందాబాద్... రేవంత్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ సంబరాల్లో మహాలక్ష్మి రామన్ గౌడ్ మాట్లాడుతూ.. ఈ బడ్జెట్ తో హైదరాబాద్ కీర్తి విశ్వవ్యాప్తం కానున్నదని అన్నారు. గత బిఆర్ ఎస్ ప్రభుత్వం కేటాయింపులే తప్ప ,పెట్టిన ఖర్చు శూన్యమని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటల ప్రభుత్వం కాదు తమది చేతల ప్రభుత్వమని మరోమారు నిరూపించాడని ఆమె అన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిధులు లేక మహానగరం మురికి నగరంగా మారిందని ఎద్దేవ చేశారు. సరైన నిధులు లేక కార్పొరేటర్లు కన్నీటితో కాలం గడిపారని గుర్తు చేశారు. నగరానికి కాంగ్రెస్ ప్రభుత్వం పదివేల కోట్లు కేటాయించడంతో



పెండింగ్ పనులు, నూతన అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతాయని తెలిపారు. రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో అన్ని స్థానాలలో కాంగ్రెస్ ప్రభుత్వం మూడు రంగుల జెండాను ఎగరవేయనున్నదని ప్రకటించారు. ఈ బడ్జెట్ కేటాయింపులతో నగర ప్రజల కండ్లలో ఆనందాన్ని చూస్తున్నామని కార్పొరేటర్ అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## మాధురి ఇంగువ రచన 'వేటూరి గీతామృతం' ఆవిష్కరణ



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ : మాధురి ఇంగువ (అమెరికా) రచించిన 'వేటూరి గీతామృతం'పుస్తకావిష్కరణ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆస్కార్ పురస్కార గ్రహీత చంద్రబోస్ ముఖ్యఅతిథిగా హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించారు.

ఆస్కార్ పురస్కార గ్రహీత, తెలుగు సినీ గేయరచయిత చంద్రబోస్ మాట్లాడుతూ చిన్నప్పటినుండే వేటూరి బాటలో నడిచానని అన్నారు. సినిమాల్లోకి వచ్చాక 20యేళ్ళపాటు వేటూరి పేరు క్రింద తనపేరు ఉండేదని అన్నారు. ఆయన పాదధూళి తనపై పడటం వల్లే తానీ స్థితికి వచ్చానని అన్నారు. 19పాటలకు 1 పాటకు 30పేజీల చొప్పున రచయిత్రిమాధురి ఇంగువ ఈ పుస్తకం రాయడం గొప్పవిషయమని అన్నారు. రాగప్రస్తావన వేటూరి పాటల్లో గొప్పదనమని అన్నారు. ఎదలో మోహన లాహిరి, పాడాలే జతచేరి శృంగార భావాల భాగేశ్వరి, తొలిసారి ముమ్ములను చూసింది మొదలు కదిలాయి మదిలోన ఎన్నెన్నో కథలు, సంధ్యారాగపు సరిగమలో తొలికలయికలో, ఇది నా ప్రియనర్తన వేళ,..తదితర పాటలను పాడి విన్పించారు చంద్రబోస్.వేటూరి స్వరాన్ని స్వరాక్షరాల్లో ఒదిగారు,రాగపరిజ్ఞానం ఎంతో ఉంది అన్నారు. పోతనలాంటి కవి వేటూరి అన్నారు. రాగప్రస్తావన, అలంకారాలు, పదబంధాల సృష్టిపై రానున్న పుస్తకాలు వెలువడాలని రచయిత్రికి సూచించారు. భక్తి,ప్రయాస, వ్యయంతో ఈ పుస్తకాన్ని తీసుకురావడం గొప్ప విషయమని రచయిత్రికి చంద్రబోస్ ఆశీర్వచనాలు అందించారు. నిమ్మగడ్డ విజయ్ తపస్విమనోహరం నిర్వాహకులు పాల్గొన్నారు. మాధురి ఇంగువ మాట్లాడుతూ వేటూరి విశిష్టగీతాలు లోతైన భావంతో ఉంటాయన్నరు. వేటూరి సినిమా పాటకు ప్రభంధ పరిమళం అందించారు అని పేర్కొన్నారు. ఎన్నారై పిల్లలకు వేటూరి సాహిత్యం అందాలనే తపనతో 19గీతాలను పరిచయం చేయడం జరిగిందని తెలిపారు. బడిపిల్లలకు వేటూరి గీతాలను చైతన్యగీతాలుగా పరిచయం చేయవచ్చు అని సూచించారు. 'జ్ఞానబ్రహ్మ వేటూరి. పంచదార చిలుకల్లా ఉంటాయి వేటూరి సినీగీతాలు. విశ్వవిద్యాలయాల నుండి పీహెచ్డీ పట్టాలు పొందవచ్చునని' మాధురి తెలిపారు. ఆస్కార్ పురస్కార విజేత సినీగేయరచయిత లక్ష్మీభూపాల మాట్లాడుతూ వేటూరి గీతాలను విశ్లేషించే సాహ సం చేసిన మాధురి రచయిత్రికి అభినందనలు తెలిపారు. వేటూరిపై తనకు భక్తి.పిచ్చి అని అన్నారు.ఆయన స్ఫూర్తి అన్నారు. పాటల్లోని పదాల అర్థాలు నిఘంటువుల్లోగాని దొరకవు .100/200 పీహెచ్డీలు తెలుగు పాటలపై చేసేలా పాటలకు కావ్యగౌరవాన్ని వేటూరి ఇచ్చారని లక్ష్మీభూపాల్ పేర్కొన్నారు. వేటూరి అభిమాని కొంపెల్ల వెంకటరావు మాట్లాడుతూ మాధురి ఇంగువ 'సుధీమణి' అని కీర్తించారు.మాధురి ఎన్నుకున్న ఆణిముత్యాలాంటి పాటలను పరిశోధనాత్మకంగా ఉన్నాయని అన్నారు. వేటూరిది మణిప్రవాళ సాహిత్యం-మని అన్నారు.సంస్కృతంలో యక్షగానం , అచ్చమైన తెలుగులో సంస్కృతం,అచ్చమైన తెలుగులో సాహిత్యం రాయడమే మణిప్రవాళ సాహిత్యమని అన్నారు. 'రాగముద్రవిశేషం' లో రాగం తానం పల్లవి పాటలో విన్పిస్తాయన్నారు. కలకాలం నిలిచిపోయే సాహిత్యం వేటూరి రాసారని అన్నారు. క్రమాలంకారం తో పాటలను రాసి అలంకారశాస్త్రం,భాషాసాహిత్యం, సంగీతశాస్త్రం తెలిసిన వేటూరి మహాకవి అని అన్నారు. గొప్పభావుకత తిక్కన,నన్నయ్యలా వే టూరిలో ఉందన్నారు. కావ్య గౌరవం, పరిశోధనాగౌరవాన్ని పాటకు తెచ్చిన ఘనత వేటూరిది అని అన్నారు. బొలిశెట్టి స్వామి వ్యాఖ్యానం అందించారు. బృందావనం సాంస్కృతిక సంస్థ, తపస్వి మనోహరం ప్రచురణల సంస్థలు సంయుక్తంగా ఈ పుస్తకావిస్కరణ, సినీగీత విభావరి నిర్వహించారు. ధర్మతేజ వేటూరి శిష్యుడు పాల్గొన్నారు.

# ఎహిడెన్ హెల్త్ రిస్క్ ద్వారా సైలెంట్ డీహైడ్రేషన్

## -డా. సుమిత్ భాటియా, సీనియర్ కన్సల్టెంట్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్, పరాస్ హెల్త్, గుర్గావ్



హైదరాబాద్, మేజర్ న్యూస్: మనం నిర్జలీకరణం గురించి ఆలోచించినప్పుడు, మనం తరచుగా విపరీతమైన దాహం, విపరీతమైన చెమట, బలహీనతను ఊహించుకుంటాము. మనం సాధారణంగా నిర్జలీకరణాన్ని అతిసారంతో అనుబంధిస్తాము, దీని ఫలితంగా శరీర ద్రవాలు కోల్పోతాయి. నిశ్శబ్ద నిర్జలీకరణం అనే ఆరోగ్య పరిస్థితి గురించి చాలా మందికి తెలియదు, ఇది ఎవరినైనా ప్రభావితం చేస్తుంది. ఈ పరిస్థితి అతిసారం లేనిది, ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మందిని ప్రభావితం చేస్తుంది, ముఖ్యంగా భారతదేశం వంటి వేడి మరియు తేమతో కూడిన వాతావరణంలో, ఇది చెమట మరియు బాష్పీభవనం ద్వారా ద్రవ నష్టాన్ని పెంచుతుంది. ప్రతిరోజూ, చాలా మంది ప్రజలు కొంత మేరకు డీహైడ్రేషన్కు గురవుతున్నారు, అయితే కొంతమందికి దాని గురించి తెలుసు. ఇటీవలి సంవత్సరాలలో, మేము భారతదేశంలో అపూర్వమైన వేడి తరంగాలను చూశాము, 2024లో వేడి పరిస్థితులు మరింత దిగజారుతున్నాయి, ఇది గ్రహించకుండానే ఎక్కువ మంది వ్యక్తులు డీహైడ్రేషన్కు గురవుతారు. దీని మధ్య, నిశ్శబ్ద నిర్జలీకరణాన్ని బాగా అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం, ప్రజలు నీరు, ఎలక్ట్రోలైట్లతో హైడ్రేటెడ్గా ఉండటం ద్వారా ఈ ఆరోగ్య పరిస్థితిని ఎలా పరిష్కరించవచ్చు మరియు నిర్వహించవచ్చు.

సైలెంట్ డీహైడ్రేషన్ అంటే ఏమిటి? గుర్తించదగిన సంకేతాలు లేదా లక్షణాలు లేకుండా శరీరం ద్రవాలు మరియు ఎలక్ట్రోలైట్‌లను కోల్పోయినప్పుడు నిశ్శబ్ద నిర్జలీకరణం సంభవిస్తుంది. అతిసారం వల్ల నిర్జలీకరణం కాకుండా, రోజువారీ కార్యకలాపాల సమయంలో అలాగే అతిసారం కాని అనారోగ్యాలు, ఇతర శారీరక దృఎశ్యాల కారణంగా నిశ్శబ్ద నిర్జలీకరణం జరుగుతుంది. పరిస్థితి యొక్క రహస్య స్వభావం కారణంగా, ఇది తీవ్రంగా మారే వరకు దాని సంకేతాలు తరచుగా గుర్తించబడవు. శరీరం సాధారణంగా పనిచేయడానికి అవసరమైన దానికంటే ఎక్కువ నీరు మరియు ఇతర ద్రవాలను కోల్పోయినప్పుడు నిర్జలీకరణం సంభవిస్తుంది. ఇది అధిక ద్రవం కోల్పోవడం, తీసుకోవడం తగ్గించడం లేదా రెండింటి వల్ల కావచ్చు. ఈ అసమతుల్యత సాధారణ శారీరక విధులకు అంతరాయం కలిగిస్తుంది ఎందుకంటే వివిధ శరీర ప్రక్రియలను నిర్వహించడానికి ద్రవాలు మరియు ఎలక్ట్రోలైట్‌లు ముఖ్యమైనవి. సోడియం మరియు క్లోరైడ్ వంటి ఎలక్ట్రోలైట్లు ద్రవ సమతుల్యతను కాపాడుకోవడంలో కీలక పాత్ర పోషిస్తాయి, అయితే కాల్షియం, పొటాషియం మరియు మెగ్నీషియం కండరాల పనితీరు మరియు నరాల సిగ్నలింగ్‌లో కీలక పాత్ర పోషిస్తాయి. నిశ్శబ్ద నిర్జలీకరణంలో, శరీరం యొక్క ద్రవ స్థాయిలు క్రమంగా మరియు సూక్ష్మంగా తగ్గుతాయి, దీని వలన పరిస్థితిని ముందుగానే గుర్తించడం కష్టమవుతుంది. ఈ రకమైన నిర్జలీకరణం ప్రత్యేకించి క్రూ ఎత్రిమమైనది ఎందుకంటే ఇది మనం సాధారణంగా ద్రవ నష్టంతో అనుబంధించే స్పష్టమైన లక్షణాలను ప్రదర్శించదు. సైలెంట్ డీహైడ్రేషన్ సంకేతాలు లక్షణాలు నిశ్శబ్ద నిర్జలీకరణాన్ని గుర్తించడం సవాలుగా ఉంటుంది, ఎందుకంటే సంకేతాలు సూక్ష్మంగా ఉంటాయి మరియు అవి ఒంటరిగా సంభవించినప్పుడు తరచుగా పట్టించుకోవు. కొన్ని సాధారణ సంకేతాలు మరియు లక్షణాలలో అలసట, దాహం, చర్మం మరియు పెదవులు పొడిబారడం, ముదురు రంగులో మూత్రం లేదా మూత్రం తగ్గడం, తలనొప్పి, కండరాల తిమ్మిరి, మైకము, మలబద్ధకం ఉన్నాయి.

# సైలెంట్ డీహైడ్రేషన్ తో జాగ్రత్తగా ఉండాలి : ప్రముఖ వైద్యులు- డాక్టర్ సురేష్ కుమార్

## - హైదరాబాద్‌లో కిడ్నీ వ్యాధుల పెరుగుదలకు ఇదే కారణం - ఫ్లూయిడ్, ఎలక్ట్రోలైట్లు తీసుకోవాలి



సోమాజిగూడ/మేజర్ న్యూస్: సైలెంట్ డీహైడ్రేషన్ తో జాగ్రత్తగా ఉండాలనీ ఇది తరచూ గా చాలా మంది లో గుర్తించ బడిందని కానీ అవగాహన రాహిత్యం మూలంగా సమస్యను ప్రజలు గుర్తించ లేకపోతున్నారని ప్రజలకు ఈ విషయం పై అవగాహన కలిగి వుండాలి అని ప్రముఖ వైద్యులు డాక్టర్ సురేష్ కుమార్ తెలిపారు . ఈ సమస్య మూలంగా ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టేస్తుందని, భారతదేశంలో ప్రధానంగా తెలంగాణాలో వేడి, తేమతో కూడిన వాతావరణం వుండటం మూలంగా ఈ సమస్య తరచుగా ఉత్పన్నం అవుతుంది అని ఆయన తెలిపారు. ఈ వాతావరణం మిలియన్ల మందిని నిశ్శబ్దంగా ప్రభావితం చేస్తోంది. డీహైడ్రేషన్ తో దాహం వలే కాకుండా గుర్తించదగిన సంకేతాలు, లక్షణాలు లేకుండా సైలెంట్ డీహైడ్రేషన్ సంభవిస్తుంది. శరీరం క్రమంగా ఫ్లూయిడ్, ఎలక్ట్రోలైట్లను కోల్పోతుంది. దీంతో శరీరం డీహైడ్రేషన్ కు గురవుతుంది. ఫ్లూయిడ్, ఎలెక్ట్రోలైట్స్ కోల్పోవడం వల్ల డీహైడ్రేషన్‌కు దారి తీస్తుందని మనకు తెలుసు. జ్వరం, వికారం, వాంతులు, శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు, వేడి సంబంధిత అనారోగ్యాలతో సహా జ్వరం తదితర లేని పరిస్థితులలో కూడా డీహైడ్రేషన్ గమనించవచ్చు. హైదరాబాద్‌లో కిడ్నీ వ్యాధిగ్రస్తులలో వార్షికంగా 10 నుంచి 15 శాతం పెరుగుదల ఉంది. దీనికి కారణం సైలెంట్ డీహైడ్రేషన్. ఇది తదుపరి వచ్చే అనారోగ్య సమస్యలపై జాగ్రత్తగా ఉండమని కోరుతుంది.

ఈ సందర్భంగా హైదరాబాద్ గాంధీ మెడికల్ కాలేజీ మాజీ ప్రొఫెసర్, పీడియాట్రిక్స్ హెడ్ డాక్టర్ సీ సురేష్ కుమార్ మాట్లాడుతూ సైలెంట్ డీహైడ్రేషన్ గుర్తించడం చాలా ముఖ్యమన్నారు. ఎందుకంటే, ఇది తీవ్రమైన వరకు గుర్తించలేమన్నారు. ఈ డీహైడ్రేషన్ సమస్యను అధిగమించడానికి నీరు మాత్రమే సరిపోదన్నారు. ఇది ద్రవ సమతుల్యతను కాపాడుకోవడానికి అవసరమైన ఎలక్ట్రోలైట్‌లను కలిగి ఉండదన్నారు. ఎలక్ట్రోలైట్లు నరాలు, కండరాల పని తీరును నియంత్రించడంలో సహాయపడతాయని తెలిపారు. ఈ డీహైడ్రేషన్ పరిస్థితిని పరిష్కరించడం చాలా కీలకమన్నారు. ఎలక్ట్రోలైట్‌లను వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ సూచించిన ఓఆర్ఎస్ తో భర్తీ చేయవచ్చన్నారు. ఇది అతిసార పరిస్థితులలో డీహైడ్రేషన్ పరిష్కరించడానికి ప్రధానంగా సరిపోతుందన్నారు. అతిసారం కాని పరిస్థితులకు శక్తితో కూడిన ఎలక్ట్రోలైట్ రికవరీలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని తెలిపారు. అతిసారం కాని పరిస్థితుల్లో వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ సూచించిన ఓఆర్ఎస్ సరిపోదని భారతదేశంలోని ప్రముఖ వైద్య నిపుణుల బృందం ధృవీకరించిందని పేర్కొన్నారు. ఇంట్లో తయారు చేసిన ద్రవాలను పరిగణలోకి తీసుకోవచ్చన్నారు. సిద్ధంగా ఉన్న ఎలక్ట్రోలైట్ పానీయాలు అనుకూలమైనవన్నారు. వేగంగా కోలుకోవడానికి, సైలెంట్ డీహైడ్రేషన్ నుంచి బయట పడటానికి సహాయపడుతుందని తెలిపారు. అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ ప్రొఫెసర్ (హైదరాబాద్) డాక్టర్ ఎన్ ఎల్ శ్రీధర్ మాట్లాడుతూ ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలోనూ డయేరియా లేని పరిస్థితుల్లో వేగంగా కోలుకోవడంలోనూ హైడ్రేషన్ పాత్ర కీలకమన్నారు. ఓరల్ ఫ్లూయిడ్స్, ఎలక్ట్రోలైట్లు కోలుకోవడంలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. సైలెంట్ డీహైడ్రేషన్ గురించి తెలుసుకోవడం చాలా ముఖ్యమన్నారు. ఇది ఒక రహస్య పరిస్థితి అన్నారు. ఇది ముఖ్యంగా పిల్లలు, వృద్ధులలో వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలకు దారితీస్తుందన్నారు. భారతదేశం ఈ ఆరోగ్య సంక్షోభంతో పోరాడుతూ ఉందన్నారు. ద్రవాలు, ఎలక్ట్రోలైట్‌లను క్రమం తప్పకుండా తీసుకోవడం ఉత్తమమన్నారు.

# నిరుద్యోగ భృతికి నీళ్లొదిలిన కాంగ్రెస్ ప్రభుత్వం

- హామీలకు అనుగుణంగా రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయింపులులేవు
- ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలకు అనుగుణంగా రాష్ట్ర బడ్జెట్ లో కేటాయింపులులేవని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ విమర్శించారు. గత పది సంవత్సరాలనుండి నిరాశలో ఉన్న రాష్ట్ర ప్రజలకు ఎన్నో ఆశలు చూపి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్, అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు నిరాశే మిగిల్చిందని ఆవేదన చెందారు. ఏ ఒక్క వర్గానికీ సరిగ్గా న్యాయం జరగలేదని ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్‌లో నిరుద్యోగులు, మహిళలు, అసంఘటిత కార్మికులు, కుల వృత్తిదారులు తదితర వర్గాలకు తగిన కేటాయింపులు లేవని ధ్వజమెత్తారు. ముఖ్యంగా యూత్ డిక్లరేషన్, రెండులక్షల ఉద్యోగాల కల్పన, నాలుగు వేల రూపాయాల నిరుద్యోగ భృతి ప్రస్తావన లేదని, రూ.1000 కోట్ల నిధులతో రూరల్ యూత్ ఫైనాన్సు కార్పోరేషన్, మహిళల ఆర్థికాభివృద్ధి, ఎస్.సి ఎస్టి డిక్లరేషన్ అమలు కోసం నిధుల కేటాయింపులపై స్పష్టత లేదని అయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలు తోపాటు విద్య, వైద్యం కోసం బడ్జెట్ లో మరింత నిధులు కేటాయించాలని డాక్టర్ దిడ్డి సుధాకర్ డిమాండ్ చేసారు.

# టి.ఎన్.జి.ఓస్ కేంద్ర సంఘం నేతలకు ఘన స్వాగతం పలికిన హైదరాబాద్ జిల్లా రిజిస్ట్రార్ వల్లి సుబ్బలక్ష్మి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః టీ.ఎన్.జి.వోస్ కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ సమక్షంలో టి.ఎన్.జి.వోస్ కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డా. ఎస్.ఎం.హుస్సేనీ (ముజీబ్) వల్లభ్‌నగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంనుంచి బదిలీ అయిన రెడ్‌హిల్స్‌లోని డిస్ట్రిక్టు రిజిస్ట్రార్ కార్యాలయానికి బదిలీ కావడంతో, హైదరాబాద్ జిల్లా రిజిస్ట్రార్ వల్లి సుబ్బలక్ష్మిగారు ప్రత్యేకంగా టి.ఎన్.జి.ఒ. కేంద్ర సంఘం అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం.హుస్సేనీలకు పూలబోకే అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిఆల్ల సభ్యులు కె.ఆర్.రాజ్‌కుమార్,కె. శ్రీనివాస్,మహ్మద్ అబ్దుల్ ముజీబ్ తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుని సాధారణ బదిలీ ప్రక్రియ సందర్భంగా బదిలీ అయిన ఉద్యోగులందరికి టి.ఎన్.జి.ఓ.కేంద్ర సంఘం నేతలు శుభకాంక్షలు తెలియజేశారు.

# హెచ్‌ఎంఏ ఆగ్రో ఇండస్ట్రీస్ లిమిటెడ్. ఏ.ఎల్.ఎం ఆహార ఉత్పత్తులతో సౌకర్యాల ఒప్పందాన్ని కుదుర్చుకుంది

సోమాజిగూడ/మేజర్ న్యూస్ : హ్యాండిల్ ఫుడ్స్ మరియు అగ్రో (ప్రొడక్ట్స్)లో అగ్రగామిగా ఉన్న హెచ్‌ఎంఏ ఆగ్రో ఇండస్ట్రీస్ లిమిటెడ్, ఏ.ఎల్.ఎం ఫుడ్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ , పంజాబ్ %ఁ% ఏ .ఎల్.ఎం ఇండస్ట్రీస్ లిమిటెడ్ , సహారన్‌పూర్‌తో ఫెసిలిటీస్ ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు ప్రకటించింది. స్తంభింపచేసిన హలాల్ ఎముకలు లేని గేదె మాంసాన్ని వధించడం, చల్లబరచడం, ప్రాసెస్ చేయడం, గడ్డకట్టడం మరియు ప్యాకింగ్ చేయడం వంటి సౌకర్యాలను పొందడం ఇందులో భాగంగా ఉన్నాయన్నారు.అంతకుముందు, కంపెనీ 31 మార్చి 2024తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి ఆదాయాలను ప్రకటించింది. మార్చి 31తో ముగిసిన సంవత్సరానికి, కంపెనీ తన మొత్తం ఆదాయంలో 49% వృద్ధిని సంవత్సరానికి సాధించిందని సంస్థ ప్రతినిధులు తెలిపారు.

# పాఠకుల ఆదరణ చూరగొన్న 'మిస్టరీ ఆఫ్ ది మిస్సింగ్ జ్యువెల్స్'

## - పదేళ్ల బుడ్డోడే ఈ పుస్తక రచయిత

హైదరాబాద్, మేజర్ న్యూస్: 'పుస్తకం' నిజంగా జ్ఞాన భాండాగారమే. పుస్తకాలు చదవడం ద్వారా ఎన్నో విషయాలు తెలుసుకోవచ్చు. కానీ ఇప్పుడు పుస్తక పఠనం తగ్గింది. ఎక్కువగా చరవాణితోనే కాలం గడుపుతున్నారు. దీంతో సృజనాత్మకత లోపిస్తుంది. పుస్తకాలు చదవడం ద్వారా సృజనాత్మకత పెరుగుతుంది. అక్కడక్కడ పిల్లలు పుస్తకాలు చదువుతున్నారు అనడానికి ఈ బుడ్డోడే నిదర్శనం. పదేళ్ల వయస్సులో 'మిస్టరీ ఆఫ్ ది మిస్సింగ్ జ్యువెల్స్' అనే పుస్తకాన్ని రచించారు. ఈ బుడ్డోడి పేరు దైవిక్. హైదరాబాద్ తెల్లాపూర్‌లోని మంథన్ స్కూల్‌లో ఐదో తరగతి చదువుతున్నారు. ఈ పుస్తకం బ్రిబుక్స్‌లో లిస్ట్ చేశారు. ఇంతకీ కథ ఏమిటంటే.. అనగనగా ఒక రాజ్యం. ఆ రాజ్యం ఆభరణాలు తయారు చేయడంలో ప్రసిద్ధి చెందినది. ఒక దొంగ ఆభరణాలను దొంగిలిస్తాడు. ఆ ఆభరణాల మిస్టరీని యువరాజు ఎలా చేదించాడన్నదే కథ. ఈ పుస్తకం విడుదల అయినప్పటి నుంచి అనేక మంది పుస్తక ప్రియులు ప్రశంసలు కురిపిస్తున్నారు. యువ రచయిత ఇటీవల బ్రిబుక్స్ నుంచి ప్లాటినం రచయిత సర్టిఫికెట్ అందుకున్నారు. ఈ పుస్తకం చాలా తక్కువ సమయంలో పాఠకుల ఆదరణ పొందింది.

ఈ సందర్భంగా రచయిత దైవిక్ మాట్లాడుతూ నాకు పుస్తకాలు చదవడం అంటే చాలా ఇష్టమన్నారు. కల్పిత కథలపై ప్రత్యేక ఆసక్తి కలదన్నారు. నాలోని జిజ్ఞాసను గమనించి పుస్తకం రాయాలన్న ఆలోచనను కలిగించింది మా అమ్మేనన్నారు. కథ, కథనం నా ఊహల నుంచి నిర్మించబడిందన్నారు. నేను గతంలో చదివిన అనేక కల్పిత పుస్తకాల నుంచి పొందిన ప్రేరణతోనే.. ఈ పుస్తకాన్ని రాయగలిగానని తెలిపారు.

ఈ సందర్భంగా దైవిక్ తల్లి సౌజన్య మాట్లాడుతూ దైవిక్ పౌరాణిక కథలపై ఆసక్తి చూపే వారన్నారు. ట్రేసీ వెస్ట్, థియా స్టిల్టన్ రచనలను అమితంగా ఇష్టపడే వారన్నారు. దైవిక్కు కథలు రాయడం కూడా ఇష్టమన్నారు. అదే పుస్తకం రాయడానికి ప్రోత్సహించాలన్న ఆలోచనను రేకెత్తించిందని పేర్కొన్నారు. ఈ పుస్తకం ఇంత ఆదరణ లభించడం సంతోషంగా ఉందన్నారు. దైవిక్ ప్రయత్నాలకు మద్దతు ఇస్తున్న మంథన్ పాఠశాలకు కృతజ్ఞతలు తెలిపారు. పుస్తకాలు చదవడం, రాయడమే కాకుండా బ్యాడ్మింటన్ క్రీడాకారుడు కూడా



అన్నారు. క్రీడలలో అనేక బహుమతులు గెలుచుకున్నారన్నారు. అకడమిక్స్‌లో కూడా చురుకైన విద్యార్థి అన్నారు. గణితం ఇతర సబ్జెక్టులలో అనేక ప్రశంసలు అందుకున్నారని తెలిపారు.

ఈ సందర్భంగా మంథన్ స్కూల్ ప్రిన్సిపాల్ సుర్జీత్ సింగ్ మాట్లాడుతూ దైవిక ప్రతిభ అమోఘమన్నారు. ఇది చూస్తూ ఉంటే గర్వంగా ఉందన్నారు. క్రమశిక్షణ గల విద్యార్థి అన్నారు. దైవిక్ అంకితభావం ఆదర్శనీయమన్నారు.

## సికింద్రాబాద్ మహంకాళి బోనాల జాతరలో 117 మంది పోకిరీగాళ్ళను పట్టుకున్న షీ టీమ్ పోలీసులు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃసికింద్రాబాద్‌లోని చారిత్రాత్మకమైన శ్రీఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల జాతరలో భాగంగా రెండు రోజులపాటు కొనసాగిన బోనాల జాతరను తిలకించేందుకు వచ్చిన మహిళా భక్తులపట్ల అసభ్యకరంగా వ్యవహారించడమేగాక, మహిళలను,యువతులను ఈవ్ టీజింగ్ చేసిన పోకిరీగాళ్ళను నగర షీ టీమ్ పోలీసుల బృందం వలపన్ని ఏకంగా 117 మంది పోకిరీగాళ్లను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకోవడం జరిగిందని నగర సైబర్ క్రైమ్స్ అండ్ ఉమెన్ సెఫ్ట్ డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ తెలిపారు. పోకిరీగాళ్ళకు సంబంధించి తగిన సమాచారం అందజేసేందుకు షీ టీమ్ హెల్ప్‌లైన్ వాట్సప్ నెం.9490616555 అనే నెంబర్‌ను సంప్రదించాలని డి.సి.పి. కోరారు.

# పాలమూరు కళామండలి పద్యనాటక ఘట్టాలు...



పాలమూరు కళామండలి నిర్వహణలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ,సంగీత నాటక అకాడమీ సౌజన్యంతో త్యాగరాయగానసభలో పౌరాణిక పద్యనాటకాల్లోంచి పలు ఘట్టాలను (సీన్స్)ను ప్రదర్శించారు. కళాకారుల ప్రదర్శన మనోరంజకంగా జరిగింది. గుమ్మడి గోపాలకృష్ణ(అకాడ మీ మాజీ ఛైర్మెన్) , తడకమళ్ళ ,రామచంద్రరావు ,కోట్ల హనుమంతరావు, ఆకుల సదానందంలు అతిథులుగా పాల్గొన్నారు. వెంకటయ్య(కృష్ణ),మున్నంగి దయాకర్ (హరిశ్చంద్రుడు), బి.విజయరాణి(చింతామణి/చంద్రమతి),రాధిక(ద్రౌపది)-తమ అద్భుత నటనతో అలరించారు. నాగేశ్వరరావు,అడవి రాముడు,తిరుపతయ్య- సంగీత సహకారం అందించారు.

## అధికారులు సమన్వయంతో పనిచేసి

# ప్రజా సమస్యలకు పరిష్కారం చూపాలి

### మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఈ వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలు తమ దృష్టికి తీసుకు వచ్చే పలు సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా అధికారుల సమన్వయంతో పనిచేయాలని మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం కార్పొరేషన్ పరిధిలో పలు ఎస్.ఎన్.డి.పి నాల నిర్మాణాల వ్యవస్థ, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థలను మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కార్పొరేషన్ అభివృద్ధికి ఎల్లప్పుడు కృషిచేస్తున్నామని తెలిపారు. వర్షా కాలం దృష్ట్యా ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతున్నామన్నారు. ఇందులో భాగంగా దాదాపు 90 కోట్ల వ్యయంతో చేపట్టిన ఎస్.ఎన్.డి.పి నాల నిర్మాణ పనులు 95 శాతం పూర్తి అయ్యాయని తెలిపారు. ఒకప్పుడు వర్షం పడితే పరిస్థితులు ఎలా ఉండేవో, ప్రస్తుతం ఆ పరిస్థితులు లేవని, వర్షపు నీరు ఎక్కడా కూడా నిలువ ఉండకుండా నాలా వ్యవస్థ ద్వారా నీళ్ళు వెళుతున్నాయని తెలిపారు. మిగిలిన పనులు కూడా అతి త్వరలో పూర్తి కానున్నాయని తెలిపారు. అదే విధంగా వర్షాకాలం దృష్ట్యా డ్రైనేజ్, రోడ్ ప్యాచ్ వర్క్, వర్షపు నీటి తొలగింపు వంటి సమస్యలపై దృష్టి పెట్టామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఆగం పాండు ముదిరాజ్, సురేష్ రెడ్డి,కో ఆప్షన్ సభ్యులు తలారి వీరేష్ ముదిరాజ్, సీనియర్ నాయకులు వెంగయ్య చౌదరి, తలారి సాయి ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో విద్యా రంగానికి తీవ్ర అన్యాయం

### ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేసిన ఎస్ఎఫ్ఐ



వనస్థలిపురం,మేజర్‌న్యూస్:తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పూర్తి స్థాయి బడ్జెట్‌లో విద్యా రంగానికి తీవ్ర అన్యాయం చేసిందని ఎస్ఎఫ్ఐ ఆరోపించింది. విద్యా రంగానికి తక్కువ నిధులు కేటాయించడాన్ని నిరసిస్తు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో దిల్‌సుఖ్‌నగర్‌లో ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఎల్బీనగర్ డివిజన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కానుగుల ఆరుణ్, మీసాల స్టాలిన్ లు మాట్లాడుతూ బడ్జెట్‌లో విద్యా రంగానికి కేవలం 7.3 శాతం మాత్రమే నిధులు కేటాయించడం, గత ఓటాన్ బడ్జెట్ కేటాయింపు కంటేతక్కువ అన్నారు. గత బడ్జెట్‌లో విద్యా రంగానికి 21 వేల 389 కోట్లు రూపాయలు కేటాయిస్తే ఈ సారి 21 వేల 292 కోట్లు మాత్రమే కేటాయించారని తెలిపారు. ఈ నిధులతో ప్రస్తుతం ప్రభుత్వ విద్య ఏ మాత్రం అభివృద్ధి కాదని వారు పేర్కొన్నారు. విద్యా రంగాపై ప్రత్యేక దృష్టి సారించి నియోజకవర్గానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల హామీ కూడా ఎలాంటి చర్చ లేదని, తక్షణ మే బడ్జెట్ సవరించి, విద్యా రంగానికి నిధులను పెంచి ప్రభుత్వ విద్యా రంగాన్ని అభివృద్ధి చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుందని ఈ సందర్భంగా అరుణ్, స్టాలిన్‌లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఎల్బీనగర్ డివిజన్ కమిటీ సభ్యులు నవీన్, ఉదయ్, శ్రీకాంత్, మల్లేష్, పృధ్వీ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## పైనీరు ముత్యాలమ్మ దేవాలయంలో

# ఘనంగా ఆషాఢ మాసం బోనాల ఉత్సవాలు



చార్మినార్, మేజర్ న్యూస్: ఆషాఢ మాసం బోనాల ఉత్సవాలు దూద్ బౌలి పైనీరుముత్యాలమ్మ దేవాలయంలో ఘనంగా జరుగుతున్నాయి. ఆలయ కమిటీ అధ్యక్షులు దోరేటి ఆనంద్ గుప్తా, ప్రధాన కార్యదర్శి కట్ట నరసింహారావు, ప్రతినిధి వెంకటచలం ముదిరాజ్ ఆధ్వర్యంలో శుకరవారం ఆలయ ప్రాంగణంలో మహా కుంకుమార్చన కార్యక్రమం మరియు చెప్పన్ బోగ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు .మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి కుంకుమార్చన లో పాల్గొని ప్రత్యేక హారతి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం శ్రీధర్ గౌడ్ ఆధ్వర్యంలో అమ్మవారికి చెప్పన్ బోగ్ సమర్పించారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు దోరేటి ఆనంద్ గుప్తా, కట్టా నరసింహారావు మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలకు నిలయంగా ఇక్కడ బోనాల ఉత్సవాలను వారం రోజులపాటు నిర్వహిస్తామని అందులో భాగంగా శుక్రవారం నాడు మహా కుంకుమార్చన మరియు చెప్పన్ బోగ్ కార్యక్రమం నిర్వహించినట్లు వారు తెలిపారు శనివారం నాడు చిన్నపిల్లలచే హనుమాన్ చాలీసా పఠనము తో పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారని సాయంత్రం కసరట నుండి తొట్టెల ఊరేగింపు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

## కాప్రా మేజర్ న్యూస్



కాప్రా మేజర్ న్యూస్.. విజయ్ దివాస్ ను పురస్కరించుకొని శుక్రవారం చర్లపల్లి డివిజన్ బిజెపి డివిజన్ అధ్యక్షులు నాగం నాధం ఆధ్వర్యంలో కార్గిల్ మెమోరియల్ వార్ అమర జవాన్లకు నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చల్లా ప్రభాకర్ ,లక్ష్మణ్ గౌడ్, వెంకటేశ్వర్లు ఆనంద్ గౌడ్, గణేష్ ముదిరాజ్, రామకృష్ణ గౌడ్, గణేష్ గౌడ్, పవన్, సునీల్, వెంకటేష్ ,తదితరులు పాల్గొన్నారు

## వనస్థలిలో ఆకట్టుకుంటున్న ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళా

- చేనేత వస్త్రాలకు మంచి ఆదరణ వస్తుంది
- మేళా చైర్మన్ అక్తర్ అలీ, కార్యదర్శి గంగాధర్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్:వనస్థలిపురం గణేష్ టెంపుల్ - రైతు బజార్ రహదారిలో ఉన్న వనస్థలిపురం కమ్యూనిటీ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళాకు వినియోగదారుల నుంచి అనూహ్య స్పందన వస్తుంది. ముఖ్యంగా ఎగ్జిబిషన్‌లో వినియోగదారులకు అభిరుచులకు అనుగుణంగా ఉన్న చేనేత వస్త్రాలు వస్త్ర ప్రియులను ఆకట్టుకుంటున్నాయి. ఎగ్జిబిషన్‌కు వినియోగదారుల నుంచి మంచి స్పందన వస్తుందని చేనేత వస్త్రాలు, హ్యాండీ క్రాఫ్ట్ వస్తువులకు ఎంతో ఆదరణ లభిస్తుందని ఎగ్జిబిషన్ చైర్మన్ అక్తర్ అలీ, కార్యదర్శి గంగాధర్‌లు తెలిపారు. మేళాలో మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి శారీస్, భాగల్‌పూర్ శారీస్, డిజైనర్ శారీస్, కాంతావర్క్ శారీస్, హ్యాండ్ బ్లాక్ ప్రింటెడ్ శారీస్, లినెన్ శారీస్, కలంకారీ శారీస్, బెంగాల్ కాటన్ శారీస్, లేడీస్ ఫ్యాన్సీ టాప్స్, డిజైనరీ బ్లౌజెస్, అక్నో చికెన్, బనారస్ శారీస్, ఖాదీ మెటీరియల్, వన్ గ్రామ్ గోల్డ్ జ్యువెల్లరీ, జైపూర్ బెడ్ షీట్స్, కొండపల్లి బొమ్మలు ఇతర ఆకర్షణీయమైన వస్తువులు వినియోగదారులకు అందుబాటులో ఉన్నాయని వారు తెలిపారు.

## శాఖంబరిగా భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి



జీడిమెట్ల మేజర్ న్యూస్ : శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి జయంతి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 126 జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి జగద్గిరిగుట్టలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు శాఖంబరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అత్యంత భక్తి శ్రద్ధలతో భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని తరించారు. ఈ పూజా కార్యక్రమాల్లో దేవస్థాన కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి ఆలయానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహేందర్, కైలాసం గుప్త, రేగూరి ప్రవీణ్ గుప్త, ఉప్పల రమేష్ గుప్త, నేతి శంకర్ గుప్త, లక్ష్మణ్ రావు గుప్త, సురేష్ గుప్త, వీరేందర్ గుప్త, స్వామి గుప్త, సత్యనారాయణ గుప్త, నరసయ్య గుప్త, కృష్ణ మూర్తి గుప్త, నర్సింహ గుప్త, ఉపేందర్ గుప్త, నార్లకంటి దుర్గయ్య, నార్లకంటి ప్రతాప్, సాయిలు, నాగదీప్ గౌడ్, మహేష్, శ్రవణ్, శివ, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీపురం కాలనీలో పార్క్ పనులను పరిశీలించిన కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్:బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శ్రీపురం కాలనీలో జరుగుతున్న పార్క్ అభివృద్ధి పనులను కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డిఇ దామోదర్‌రావు, ఎఇ నరేందర్‌తేజ, కాలనీ అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి, విఠల్‌రెడ్డి, సికిందర్‌రెడ్డి, బాకారం నర్సింహ్మారెడ్డి, సూర్యప్రకాశ్‌రెడ్డి, పద్మారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, అరవిందర్‌రెడ్డి, ముత్యంరావు, ప్రభాకర్‌రెడ్డి, సంజీవరెడ్డి, చంద్రయ్య, నారాయణ, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిష్టాత్మకమైన రిబా ఇంటర్నేషనల్ అవార్డ్స్ ఫర్ ఎక్సలెన్స్ 2024ను గెలుచుకున్న థాపర్ విశ్వవిద్యాలయం



సోమాజిగూడ/మేజర్ న్యూస్: థాపర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ తమ థాపర్ యూనివర్శిటీ లెర్నింగ్ లాబొరేటరీ ప్రతిష్టాత్మకమైన రాయల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ బ్రిటిష్ ఆర్కిటెక్ట్స్ ఇంటర్నేషనల్ అవార్డ్స్ ఫర్ ఎక్సలెన్స్ 2024తో సత్కరించబడిందని ప్రకటించడం గర్వంగా ఉంది. డిజైన్‌ప్లస్ అసోసియేట్స్ సర్వీసెస్ ( సహకారంతో, ఈ అత్యాధునిక సదుపాయం దాని బలవంతపు రేఖాగణిత నిర్మాణం మరియు వినూత్న రూపకల్పనకు గుర్తింపు పొందింది.పంజాబ్‌లోని పాటియాలాలో ఉన్న లెర్నింగ్ లాబొరేటరీ అనేది సైన్స్ భవనం, లైబ్రరీ మరియు లెక్చర్ థియేటర్లను కలిగి ఉన్న మూడు ప్రిస్మాటిక్ ఎరుపు ఆగ్రా రాతితో కప్పబడిన టవర్ల యొక్క డైనమిక్ సమిష్టి. 10 మీటర్ల ఎత్తైన పోడియం నుండి పైకి లేచి, ఈ టవర్లు అద్భుతమైన దృశ్య ప్రభావాన్ని సృష్టిస్తాయి. డిజైన్‌లో స్టోన్ బ్రైస్ సోలైల్, హెవీ నిర్మాణం, ఆర్కిటెక్చరల్ షేడింగ్ మరియు నేచురల్ వెంటిలేషన్ ద్వారా పగటి వెలుతురుతో ఫిల్టర్ చేయబడిన బహుళ-అంతస్తుల కర్ణికలు, పందిరి క్రింద గాలిని చల్లబరుస్తుంది, సౌకర్యవంతమైన మరియు స్థిరమైన వాతావరణాన్ని నిర్ధారిస్తుంది. స్థానిక రాయి మరియు సాంకేతికతలను ఉపయోగించి నిర్మించబడిన, ఎరుపు ఆగ్రా ఇసుకరాయి సూర్యకాంతి కింద అందంగా రూపాంతరం చెందుతుంది, రూపాల జ్యామితి క్యాంపస్‌లో కదలిక మరియు దిశను సూచిస్తుంది. ఇది మొదటి-అంతస్తు స్థాయిలో ఒక పోడియం ద్వారా పూర్తి చేయబడింది, ఇది టవర్ యొక్క అధికారిక నిర్మాణానికి పూర్తి సెట్టింగ్‌ను అందిస్తుంది, భవనాలు స్కేల్ మరియు మెటీరియల్‌లో భౌగోళిక నిర్మాణాలను పోలి ఉంటాయి.

ఈ అవార్డును ఇంటర్నేషనల్ అవార్డ్స్ ఫర్ ఎక్సలెన్స్ ప్రపంచవ్యాప్తంగా వినూత్న నిర్మాణ ప్రాజెక్టులను జరుపుకుంటుంది, శైలి, సంక్లిష్టత లేదా బడ్జెట్‌తో సంబంధం లేకుండా డిజైన్ సరిహద్దులను పెంచే వాటిని గౌరవిస్తుంది. థాపర్ యూనివర్సిటీ లెర్నింగ్ లాబొరేటరీతో సహా 22 పరివర్తనాత్మక ప్రాజెక్టులు మాత్రమే ఈ సంవత్సరం విజేతలుగా ఆవిష్కరించబడ్డాయి. సైమన్ హెన్లీ మరియు రీబా స్థానిక అంబాసిడర్ల నేతృత్వంలోని జ్యూరీచే ఎంపిక చేయబడింది, దార్శనిక ఆలోచన మరియు నైపుణ్యానికి ఉదాహరణగా ఆన్-సైట్ మూల్యాంకనాల తర్వాత విజేతలను ప్రకటించారు.

థాపర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ %డ% టెక్నాలజీ బోర్డు ఛైర్మన్ రాజీవ్ వెదేరా, మాట్లాడుతూ "ఈ అవార్డు అత్యాధునిక విద్యా సౌకర్యాలను అందించడంలో తమ నిబద్ధతను నొక్కి చెబుతుందన్నారు. లెర్నింగ్ లాబొ రేటరీ కేవలం భవనాల సముదాయం మాత్రమే కాదుబీ ఇది ఆవిష్కరణ మరియు అభ్యాసానికి దారితీసింది, మేధో వృద్ధిని ప్రేరేపించడానికి మరియు సులభతరం చేయడానికి రూపొందించ బడిందన్నారు.



తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వం పై చేసిన అనుచిత వాఖ్యలకు నిరసనగా బీజేపీ జుబ్లీహిల్స్ అసెంబ్లీ కన్వీనర్ కుంభాల గంగరాజు, ప్రేమ్‌కుమార్, అట్లూరి రామకృష్ణ, అనంత లక్ష్మి, చంద్ర మోహన్, విజయ్, ఆర్ రాజేష్, సంగీత, సునీత, అల్లం ఈశ్వర్, శివ ప్రశాంత్, గణేష్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. అనంతరం రేవంత్ రెడ్డి తీరుపై బీజేపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మేజర్ న్యూస్/జుబ్లీహిల్స్

## ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన - కేర్ ఆసుపత్రి మలక్ పేటలో ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత గుండె శస్త్ర చికిత్సలు

సోమాజిగూడ/ మేజర్ న్యూస్: కేర్ ఆసుపత్రి మలక్ పెట్ మరియు మిధాని ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వయించిన ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన లభించదని ఆసుపత్రి చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ కృష్ణమూర్తి తెలిపారు. కేర్ ఆసుపత్రికి చెందిన గుండె వైద్య నిపుణుడు డాక్టర్ శ్రవణ్ కుమార్ మరియు మిధాని ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్ డాక్టర్ వీర రాజు గారి ఆద్వ ర్యంలో జరిగిన ఈ శిబిరంలో వైద్యులు తమ సేవలు అందించారు సుమారు 120 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు బీపీ, బ్లడ్ షుగర్, ఈసీజీ, 2డి ఏకో, డయాబెటిక్, హైపర్టెన్షన్ మొదలైన పరీక్షలు నిర్వహించారు. కొందరు గుండె సంబంధిత వ్యాధులతో తీవ్రంగా బాధపడుతున్నారని తెల్లరేషన్ కార్డు ఉన్న వారితో పాటు మరి కొందరికి కేర్ ఆస్పత్రి మలక్ పేటలో ఆపరేషన్లు ఉచితంగా చేయనున్నట్లు వైద్యులు తెలిపారు. ఉచిత గుండె వైద్య శిబిరం నిరు పేదలకు ఉచితంగా వైద్యం అందించినప్పుడే సమాజంలో ఆ డాక్టర్లు రాణించగలుగుతా రని కేర్ ఆసుపత్రి గుండె వైద్య నిపుణుడు శ్రవణ్ కుమార్ ఈ సందర్బంగా తెలిపారు. గుండెకు ఎలాంటి చిన్న సమస్య వచ్చినా తడబడుతుంది. లయ తప్పుతుంది. ఛాతీలో నొప్పి రాగానే గుండె నొప్పి అని భావించలేం. కానీ, వయసు పెరుగుతున్న కొద్దీ గుండెకు సంబంధించిన సమస్యలు ఏం ఉన్నాయో తెలుసుకోవడానికి ప్రయత్నించాలి. ఆహార నియమాలు, దురలవాట్లకు దూరంగా ఉండాలి. ఏ మాత్రం అనుమానం ఉన్నా వైద్యులను కలుసుకోవాలని ఆయన సూచనలు చేశారు. గుండె జబ్బులు ఎలా వస్తాయి.. జబ్బులు ఎలా వస్తాయో ముందుగానే పసిగట్టడం చాలా కష్టం. ఇప్పుడున్న సాంకేతిక పరిజ్ఞానంతో గుండె జబ్బులను తెలుసుకోవడానికి వీలవుతుంది. ఈసీజీ, ఏకో, ట్రెడ్మిల్ పరీక్షలతో గుండె రక్త సరఫరాలో పూడికలుంటే తెలిసిపోతాయి. ఛాతీ నొప్పి వస్తే గుండె నొప్పి కాకపోవచ్చు. కండరాలు పట్టేయడం, ఎసీడీటీతో కూడా వస్తుంది. ట్రోపనిన్ పరీక్షతో ఈ నొప్పి ఎందుకు వస్తుందో తెలిసి పోతుంది. లిపిడ్ ప్రొఫైల్తో కూడా గుండె సమస్యలు పసిగట్టవచ్చు అని ఆయన ఈ సందర్బంగా రోగులకు తెలిపారు. ఆసుపత్రి వైద్యులు మరియు సిబండ్డి ప్రమోద్ కుమార్ కూడా ఈ శిబిరంలో పాల్గొన్నారు

## తెలంగాణలో మరో సెల్‌బే మొబైల్ స్టోర్ ప్రారంభం...



సోమాజిగూడ/మేజర్ న్యూస్: తెలంగాణకు చెందిన అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న మల్టీబ్రాండ్ రిటైల్ చైన్ సెల్‌బే, యజమాన్యం చేతుల మీదుగా ఆమనగల్ పట్టణంలో తన కొత్త షోరూమ్‌ను ఘనంగా ప్రారంభించింది. ఆమనగల్ టౌన్‌లో ఇంత అద్భుతమైన సెల్‌బే షోరూమ్‌ను ప్రారంభించేందుకు ఇంత గొప్ప నిర్ణయం తీసుకున్నందుకు సెల్‌బే మేనేజ్‌మెంట్‌ను సర్వత్ర అభినందించారు. మీడియాతో మాట్లాడుతున్నప్పుడు, ఆమనగల్ ప్రజలు సెల్‌బే షోరూమ్‌ను కలిగి ఉండటం గొప్ప అవకాశం అని అన్నారు, ఇది మొబైల్ హ్యాండ్‌సెట్‌లు, ఉపకరణాలు, స్మార్ట్ వాచ్‌లు, స్మార్ట్ టీవీలు, ల్యాప్‌టాప్‌లు మరియు వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తుల యొక్క అన్ని అవసరాలను తీరుస్తుంది . ఆమనగల్ మరియు చుట్టుపక్కల గ్రామాల ప్రజలందరూ సెల్‌బే షోరూమ్‌ని సందర్శించి వారికి ఇష్టమైన మొబైల్ హ్యాండ్‌సెట్ స్మార్ట్ టీవీ లేదా ల్యాప్‌టాప్‌ను కొనుగోలు చేయాలని మరియు ప్రారంభ ఆఫర్‌లను పొందాలని కోరారు. సెల్‌బే సంస్థ వ్యవస్థాపకులు, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ సోమ నాగరాజు మాట్లాడుతూ, అత్యుత్తమ ఉత్పత్తులు మరియు సేవలను అందించడం ద్వారా తన గౌరవనీయమైన వినియోగదారులకు అత్యుత్తమ షాపింగ్ అనుభవాన్ని అం దించడంలో సెల్‌బే ఎల్లప్పుడూ మొదటి స్థానంలో నిలుస్తుందని చెప్పారు. ఇది తన వినియోగదారులకు అమ్మకాల తర్వాత ఉత్తమ సేవలను కూడా అందిస్తుంది.

## జెటిఎల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ హేమ్ సెక్యూరిటీస్ లిమిటెడ్ కంపెనీ క్యూ.ఐ.పి ఇష్యూని ప్రారంభించింది

సోవాజిగాడ/వేంజర్ న్యూస్:హైదరాబాద్, జూలై 26: జెటిఎల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ వేగంగా అభివృద్ధి చెందుతున్న డైనమిక్ స్టీల్ ట్యూబ్ తయారీ సంస్థ, ఇది బ్లాక్ స్టీల్ పైపులు, ప్రీ-గాల్వనైజ్డ్ మరియు గాల్వనైజ్డ్ స్టీల్ పైపులు, పెద్ద వ్యాసం కలిగిన స్టీల్ ట్యూబ్‌లు మరియు పైపులు మరియు బోలు నిర్మాణాలను ఉత్పత్తి చేయడంలో ప్రత్యేకత కలిగి ఉంది. కంపెనీ హెమ్ సెక్యూరిటీస్ లిమిటెడ్ నుండి "బై కాల్" అందుకుంది, దీని లక్ష్యం రూ. 288. ఇటీవల, కంపెనీ సెబి ఐ. సి.డి.అర్ నిబంధనలకు అనుగుణంగా క్యూ.ఐ.పి ద్వారా ఈక్విటీ షేర్ల జారీ ద్వారా నిధుల సమీకరణను ఆమోదించింది. ఈక్విటీ షేర్‌కి రూ.221.57 ఫ్లోర్ ధరను ఆమోదించింది . జే .టి.ఎల్ ఇండస్ట్రీస్ స్థిరమైన ఆర్థిక ఫలితాలను అందించింది, ఏడాది పొడవునా స్థిరమైన వృద్ధిని ప్రదర్శిస్తోంది.

## భాటియా కమ్యూనికేషన్స్ రిటైల్ ఇండియా లిమిటెడ్ నిధుల సమీకరణకు బోర్డు ఆమోదం

సోమాజిగూడ/మేజర్ న్యూస్: మొబైల్ హ్యాండ్‌సెట్‌లు, టాబ్లెట్‌లు, గృహోపకరణాలు మరియు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను ట్రేడింగ్ చేయడంలో రిటైల్ మరియు హోల్‌సేల్ పంపిణీ వ్యాపారంలో నిమగ్నమైన ప్రముఖ కంపెనీ భాటియా కమ్యూని కేషన్స్ %డ% రిటైల్ (ఇండియా) లిమిటెడ్. నిధులు, వ్యాపార వృద్ధిని వేగ వంతం చేయడానికి మరియు కంపెనీ యొక్క దీర్ఘకాలిక ఆర్థిక వనరులను పెంచడానికి గాను ఈ నిధుల సమీకరణ ను చేస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ప్రమోటర్ గ్రూప్ మరియు పబ్లిక్ కేటగిరీకి చెందిన వ్యక్తులకు కన్వర్టిబుల్ వారెంట్‌లను జారీ చేయడం ద్వారా వర్తించే విధంగా వాటాదారులు మరియు ఇతర నియంత్రణ అధికారుల ఆమోదానికి లోబడి ఉంటుందనీ అన్నారు.

## నాంపల్లి ఏడుగుళ్ళ పోచమ్మ దేవాలయంలో అమ్మవారికి ఘనంగా నీల బోనం పూజ కార్యక్రమం



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్, మేజర్‌న్యూస్ః ఆషాడ మాసంను పుర స్కరించుకుని బుధవారం నాంపల్లి కోర్టు చౌరస్తా సమీపంలోని శ్రీ ఏడుగుళ్ళ పోచమ్మ అమ్మవారి దేవాలయంలో అమ్మవారికి మొదటి రోజు నీల బోనం,పూజ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా బి.ఆర్.ఎస్. నాంపల్లి ఇన్‌ఛార్జ్ సిహెచ్. ఆనంద్‌కుమార్‌గౌడ్,నాయకులు ప్రదీప్ అగర్వాల్ తదితరులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనంద్‌కుమార్‌గౌడ్ ప్రత్యేకంగా పలువురిని శాలువాకప్పి ఘనంగా సత్కరించారు.

## మార్కెట్‌లోకి క్లియర్ ప్రీమియం వాటర్

సోమాజిగూడ/మేజర్ న్యూస్: ప్యాకేజ్డ్ వాటర్ సెగ్మెంట్‌లో అగ్రగామిగా ఉన్న క్లియర్ ప్రీమియం వాటర్ హైదరాబాద్ మార్కెట్‌లోకి అడుగుపెట్టింది. అహ్మదాబాద్‌కు చెందిన ఈ సంస్థ మిగిలిన నీటి సంస్థలతో పోలిస్తే కనీసం ఐదు కీలక భేదాలను కలిగి ఉంటుంది. క్లియర్ ప్రీమియం వాటర్ వ్యవస్థాపక సీఈఓ నయన్ షా మాట్లాడుతూ, "నాణ్యమైన స్వచ్ఛమైన నీటిని అందించాలనే ఉద్దేశంతో మార్కెట్‌లోకి ఈ నీటిని అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు.

ఇందుకోసం వినియోగదారులకు అవగాహన కల్పించడం ముఖ్యమైనదిగా భావిస్తున్నామన్నారు. మా వినియోగదారులకు అవసరమైన మొత్తం సమాచారాన్ని ముందస్తుగా అందిస్తున్నామన్నారు. పారదర్శకంగా ఉండటంతోపాటు నాణ్యత కు పెద్దపీట వేస్తూ ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. క్లియర్ ప్రీమియం వాటర్ సృజనాత్మకతతోపాటు నిర్దిష్ట ప్రమాణాలతో గొప్ప చరిత్రను కలిగి ఉందన్నారు. స్వచ్ఛమైన, సురక్షితమైన త్రాగునీటిని అందించాలనే దృక్పథంతో స్థాపించబడిన సంస్థ అన్నారు. భారతదేశం అంతటా ఇప్పటికే తాము విస్తరించామని, కంపెనీ 1,600 కంటే ఎక్కువ (హోటల్‌లు, రెస్టారెంట్‌లు, క్యాటరింగ్) వినియోగదారులను కలిగి ఉండటమే కాకుండా అగ్ర జాతీయ విమానయాన సంస్థలకు సేవలు అందిస్తోందన్నారు.

## పిసి జ్యువెలర్స్ లిమిటెడ్ యొక్క వన్ టైమ్ సెటిల్మెంట్ ప్రతిపాదనను బ్యాంక్ ఆఫ్ బరోడా ఆమోదం

సోమాజిగూడ/ మేజర్ న్యూస్: పిసి జ్యువెలర్ లిమిటెడ్ భారతదేశంలో ప్రముఖ మరియు అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆభరణాల రిటైల్ గొలుసులలో ఒకటి, కంపెనీ సమర్పించిన వన్ టైమ్ సెటిల్‌మెంట్ ప్రతిపాదనకు బ్యాంక్ ఆఫ్ బరోడా తన ఆమోదాన్ని తెలియజేసినట్లు ప్రకటించింది. కంపెనీ బకాయిలు చెల్లించడానికి ఈ విధానాన్ని ఎంచుకుంది. ఆమోదించబడిన ఓ.టి.ఎస్ యొక్క నిబంధనలు మరియు షరతులు సెటిల్‌మెంట్ కింద చెల్లించవలసిన నగదు మరియు ఈక్విటీ భాగాలు, సెక్యూరిటీల విడుదల మరియు తనఖా పెట్టబడిన ఆస్తులు మొదలైనవి.రూ.ల వరకు నిధుల సమీకరణకు తమ బోర్డు ఆమోదం తెలిపినట్లు గతంలో కంపెనీ ప్రకటించింది. 2705 %జతీ% పూర్తిగా కన్వర్టిబుల్ వారెంట్ల యొక్క ప్రిఫరెన్షియల్ ఇష్యూ ద్వారా, ఇష్యూ ధర రూ. 56.20 వారెంట్‌కి, ఐ. సి .డి.అర్ నిబంధనలు మరియు ఇతర వర్తించే చట్టాలకు అనుగుణంగా సభ్యుల ఆమోదం మరియు ఇతర అవసరమైన నియంత్రణ, చట్టబద్ధమైన మరియు ఇతర ఆమోదాలకు లోబడి, వర్తించవచ్చన్నారు.ప్రమోటర్ గ్రూప్ న్యూస్ ట్రాక్ గార్మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్, బలరామ్ గార్గ్ మరియు పూజా గార్గ్ ప్రతిపాదిత కేటాయింపులలో ఉన్నారు. ఇంకా, ఎలారా ఇండియా ఆపర్చునిటీస్ ఫండ్, కాప్రి గ్లోబల్ హోల్డింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఏరీస్ ఆపర్చునిటీస్ ఫండ్ మొదలైన బహుళ విదేశీ పెట్టుబడిదారులు నాన్-ప్రమోటర్ గ్రూప్‌లోని ప్రతిపాదిత కేటాయింపుల్లో ఉన్నారు.

## ఘనంగా వనస్థలిపురం ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

- హాజరైన రాష్ట్ర కమిటి, గ్రేటర్ వివిధ డివిజన్ల అధ్యక్ష, కార్యదర్శులు, కోశాధికారులు
- అసోసియేషన్ అభివృద్ధి కొరకు నిరంతరం పని చేస్తుంది
- నూతన అధ్యక్ష, కార్యదర్శులు శీలం రామ్‌రెడ్డి, సాయివర్మలు
- కష్టాలు వచ్చినా ప్రజల హృదయాలలో నిలిచిపోయిన ఫోటో గ్రాఫర్ల కృషి అభినందనీయం
- రాష్ట్ర అధ్యక్షులు ఎస్. వెంకట్‌రెడ్డి, కార్యదర్శి రాపర్తి శ్రీనివాస్‌గౌడ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃవనస్థలిపురం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన క మిటి ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం వనస్థలిపురంలోని శ్రీశ్రీశ్రీ కనకదుర్గ దేవాలయం నందు ఎలక్షన్ కమిటి సభ్యుడు ఎస్.బి.ఎన్ చారి అధ్యక్షతన అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి అతిధులుగా రాష్ట్ర కమిటి వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్. వెంకట్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాపర్తి శ్రీనివాస్‌గౌడ్‌లు పాల్గొని నూతన కమిటిగా బాధ్యత వహిస్తున్న శీలం రామ్‌రెడ్డి అధ్యక్షుడుగా, ఎం. సాయి వర్మ ప్రధాన కార్యదర్శిగా, కోశాధికారిగా రాంప్రసాద్‌తో పాటు మిగతా సభ్యులను ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటి వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్. వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్ల సేవలు అమోఘం అని, కష్ట నష్టాలకు ఓర్చి ఫోటో గ్రఫీని వృత్తిగా ఎంచుకొని వెళ్తున్నటువంటి ఫోటో గ్రాఫర్, వీడియో గ్రాఫర్లకు ఎన్నో సమస్యలు ఉన్నాయని ఆ సమస్యలు వెంటనే ప్రభుత్వం ద్వారా అలాగే రాష్ట్ర కమిటి ద్వారా నెరవేరుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాపర్తి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ అందరికి అవసరం ఉన్న ఫోటోగ్రాఫర్, వీడియో గ్రాఫర్ల ఔన్నత్యం ఎంతో గొప్పదని, తల ఎత్తుకునేలా చేసేది, తల దించుకునేలా చేయడం కూడా కేవలం ఫోటో గ్రాఫర్లకు మాత్రమే సొంతమన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 102 మందికి ఒక కోటి 60 లక్షల రూపాయలు కుటుంబ భరోసా ద్వారా అందజేశామని, మున్ముందు కూడా ప్రమాద భీమాతో సభ్యులకు సేవలు చేయుటకు ముందుకు వస్తున్నామని తెలిపారు. రేపటి నుంచి మూడు రోజుల పాటు మన్సూరాబాద్‌లో ఉన్న కేబీఆర్ పార్కులో ఏర్పాటుచేసిన ఫోటో ఎక్స్‌పను విజయవంతం చేయాలని కోరారు. వనస్థలిపురం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతనంగా అధ్యక్షుడుగా ఎన్నికైన శీలం రామ్‌రెడ్డి మాట్లాడుతూ మా మీద మరింత బాధ్యత పెంచిందని సభ్యులకు రానున్న రోజుల్లో అనేక సేవలు చేయడానికి మా కార్యవర్గం ద్వారా ముందుకు వెళ్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రధాన కార్యదర్శి సాయి వర్మ మాట్లాడుతూ ఒక ఫోటో గ్రాఫర్ గాని ఒక వీడియో గ్రాఫర్ కానీ ఏదైనా సమస్యవచ్చిందంటే వెంటనే వారికి చేదోడు వాదోడుగా ఉంటూ వారి కుటుంబానికి ఆర్థిక ఎదుగుదలకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో నూతన కార్యవర్గమైన ఉపాధ్యక్షులు లచ్చగారి వెంకటేష్, మల్లెల బాలకిషన్, జాయింట్ సెక్రటరీలు రవి, వెంకటేశ్వర్‌రావు, సుశాంతి యాదవ్‌లు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఆజనేయులుతో పాటు ఎలక్షన్ కమిటి మెంబర్స్, స్థానిక బీఆర్ఎస్ నాయకులు చింతల రవికుమార్, కనకదుర్గ దేవాలయం ఛైర్మన్ సంరెడ్డి భుజంగరెడ్డి, స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కె. సంజయ్‌కుమార్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్ష, కార్యదర్శులు, కోశాధికారి, వివిధ డివిజన్‌ల అధ్యక్ష, కార్యదర్శులు, కోశాధికారులు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఇన్‌స్పైర్ అవార్డ్స్ మానక్- 2024-25 దరఖాస్తుపై గూగుల్ మీట్ అవగాహన సదస్సు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః హైదరాబాద్ జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్. రోహిణి ఆదేశాలమేరకు జిల్లా సైన్స్ అధికారి సి. ధర్మేందర్‌రావు,జిల్లాలోని ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల ప్రాథమికోన్నత ,ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అన్ని సబ్జెక్టు గైడ్ టీచర్స్‌కు ఇన్‌స్పైర్ అవార్డ్స్ మానక్ 2024-25 దరఖాస్తు కోసం గూగుల్ మీట్ ద్వారా తెలియజేయడం జరిగిందని ధర్మేందర్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా సి.ధర్మేందర్‌రావు మాట్లాడుతూ ఇన్‌స్పైర్ అవార్డ్స్ మానక్ -2024-25 నామినేషన్స్ ప్రక్రియ జూలై,1వ తేదినుంచి సెప్టెంబరు,15వ తేదివరకు దరఖాస్తు చేసుకోడానికి అవకాశం డిపార్టుమెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, న్యూఢిల్లీ,నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ ప్రతి ఏటా కల్పిస్తుందన్నారు. ప్రతి పాఠశాలయందు ఒక ఐడియా బాక్స్‌ను ఏర్పాటు చేసుకోవాలని, అందుకుగాను 6వ తరగతినుంచి 10వ తరగతి విద్యార్థులతో సమస్య సాధన పరిష్కారం గురించి చర్చించి,ఒక వినూత్న ఆలోచనచే సమాధానం కల్పించి ఐడియా బాక్స్‌లో తమ ఐడియాను బాక్స్‌లో వేయాలన్నారు. ఉత్తమ 5 ఐడియాలు ప్రతి పాఠశాలనుంచి ఇన్‌స్పైర్ అవార్డ్స్ మానక్-2024-25 దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రతి పాఠశాలకు దగ్గరల్లోనే ఉన్న పోస్ట్ ఆఫీస్‌లో ఇండియా పోస్టల్ పేమెంట్ బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేసుకోవాలన్నారు. ప్రాజెక్టు రైట్ అప్స్ సంసిద్ధంగా ఉంచుకోవాలన్నారు. రిసోర్స్‌పర్సన్‌గా డాన్ హైస్కూల్ సైన్స్ టీచర్ తిరుపతిరెడ్డి ప్రసంగిస్తూ ప్లే స్టోర్ నుంచి ఇన్‌స్పైర్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని,దానిద్వారా స్టూడెంట్ నామినేషన్‌ను సులభంగా చేసుకోవచ్చునని,నామినేషన్ ప్రక్రియ ఆన్‌లైన్‌లో చేసుకునే పద్ధతి స్టెప్ బై స్టెప్ చెప్పడం జరిగిందన్నారు. నవం ఫౌండేషన్ ప్రాజెక్టు ఆఫీసర్ శ్రావన్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఇన్నోవేషన్స్ ఏలా రాబట్టాలి, బ్రెయిన్ స్ట్రామింగ్,డిజైన్ థింకింగ్‌పై గూగుల్ మీట్ ద్వారా చెప్పడం జరిగిందన్నారు. ఈ గూగుల్ మీట్ అవగాహన సదస్సులో సుమారు 450 మంది ప్రధానోపాధ్యాయులు,గైడ్ టీచర్లు పాల్గొన్నారు.

## త్రైమాసిక ఫలితాలలో అత్యధిక లాభాలను ఆర్జించిన ఇంటెగ్రా ఎసెన్షియా లిమిటెడ్

Integra
Essentia Limited

సోమాజిగూడ/మేజర్ న్యూస్: లైఫ్ ఎసెన్షియల్స్ వ్యాపారంలో నిమగ్నమైన లీడర్ ఇంటెగ్రా ఎసెన్షియల్ లిమిటెడ్, జూలై 19, 2024న జరిగిన బోర్డు సమావేశంలో 30 జూన్ 2024తో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ యొక్క ఆడిట్ చేయబడిన ఆర్థిక ఫలితాలను ఆమోదించింది. 30 జూన్ 2024తో ముగిసిన త్రైమాసికంలో, కంపెనీ కార్యకలాపాల ద్వారా తన ఆదాయాన్ని రూ. 8606.01 లక్షలు అర్జించిందని ఇంతకుముందు, ఇంటెగ్రా ఎసెన్షియా లిమిటెడ్ (బదిలీ కంపెనీ) మరియు జి జి ఇంజనీరింగ్ లిమిటెడ్ (బదిలీ కంపెనీ) సమ్మేళన పథకాన్ని డైరెక్టర్ల బోర్డు ఆమోదించినట్లు కంపెనీ ప్రకటించింది. ఈ పథకం బి.ఎస్. ఈ మరియు ఎన్.ఎస్.ఈ సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా , నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ రెండు కంపెనీలు మరియు ఇతర నిర్దిష్ట సెక్టోరల్ రెగ్యులేటర్(లు) యొక్క షేర్‌హోల్డర్లు మరియు రుణదాతల ఆమోదానికి లోబడి ఉంటుంది.జి.జి ఇంజనీరింగ్ లిమిటెడ్. ట్రాన్స్‌ఫరర్ కంపెనీ, ఉన్నతమైన మౌలిక సదుపాయాల వ్యాపారంలో ఉంది %ద% నిర్మాణాత్మక స్టీల్, మరియు మౌలిక సదుపాయాలు, నిర్మాణం, మెగా ప్రాజెక్ట్‌లు, ఆధునిక భవనాలు, ఎత్తైన నివాస మరియు వాణిజ్య వంటి వివిధ పరిశ్రమలలో విభిన్న అనువర్తనాల కోసం ఉపయోగించే ఇంజనీరింగ్ ఉత్పత్తుల ప్రాజెక్టులు, ఇంజినీరింగ్ సెటప్‌లు ఇతరత్రా. ఈ విలీనం ట్రాన్స్‌ఫరీ కంపెనీ యొక్క ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ విభాగాన్ని మెరుగుపరుస్తుంది మరియు బలోపేతం చేస్తుంది, దాని కార్యాచరణ సామర్థ్యాలను మరియు మార్కెట్ పోటీతత్వాన్ని మెరుగుపరుస్తుంది. ఇది సంయుక్త ఉత్పత్తి సమర్పణలను మెరుగుపరచడం మరియు కస్టమర్ బేస్‌ను స్థానికంగా మరియు ప్రపంచవ్యాప్తంగా విస్తరించడం లక్ష్యంగా పెట్టుకుంది.

## ఉజ్జీవన్ 1 25 ఫలితాలు: నికరలాభం 7% క్షీణించి రూ. 301 కోట్లకుచేరుకుంది

హైదరాబాద్, మేజర్‌న్యూస్:ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్‌బ్యాంక్ (ఉజ్జీవన్ ) గురువారం నికర లాభం 25 ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో సంవత్సరానికి 7 శాతం () తగ్గిరూ. 301 కోట్లకు చేరుకుంది. అధిక నిబంధనలకు.సీక్వెన్షియల్‌గా, నికరలాభం 4 24లో రూ.330 కోట్ల నుంచి 9 శాతం తగ్గింది.త్రైమాసికానికి సంబంధించిన కేటాయింపులు అంతకు ముందు త్రైమాసికంలో రూ.26 కోట్ల నుంచి క్యూ1 ఎఫ్‌వై25లో 322 శాతం పెరిగి రూ.110 కోట్లకు చేరుకున్నాయి.ఉజ్జీవన్ యొక్క నికర వడ్డీ ఆదాయం () సంవత్సరానికి 19 శాతం పెరిగి రూ. 941 కోట్లకు చేరుకుంది, అయితే నికర వడ్డీ మార్జిన్ () గత ఏడాది కాలంతో పోలిస్తే 9.2 శాతం నుండి 9.3 శాతానికి పెరిగింది.బెంగళూరుకు చెందిన స్థూల రుణ పుస్తకం జూన్ 2024 నాటికి రూ. 30,069 కోట్లుగా ఉంది, జూన్ 2023 నాటికి రూ. 25,326 కోట్లకంటే 19 శాతం ఎక్కువ. మొత్తం రుణ పుస్తకంలో సెక్యూర్డ్ సెగ్మెంట్ వాటా 31.3 శాతానికి పెరిగింది. జూన్ 2023 నాటికి 27 శాతం. క్రమంగా, మార్చి 2024 నాటికి ఇది 30.2 శాతం నుండి పెరిగింది.... మేము మా పేర్కొన్న లక్ష్యాన్ని చేరుకోవడానికి ట్రాక్‌లో ఉన్నాము. వచ్చే ఆర్థిక సంవత్సరం చివరి నాటికి మొత్తం స్థూల అడ్వాన్స్‌లలో 40 శాతానికి సురక్షిత పుస్తక సహకారాన్ని మెరుగుపరుస్తాము. మైక్రో-మార్ట్‌గేజ్‌లు, గోల్డ్ లోన్‌లు వెహికల్ ఫైనాన్స్ వంటి కొత్త వ్యాపార విభాగాలు మాకస్టమర్‌లకు మెరుగైన ఉత్పత్తి సూట్‌ను అందించడంతో పాటు అర్థవంతమైన పాత్రను పోషిస్తాయి. పెరుగుతున్న సురక్షిత పుస్తక నిష్పత్తి కారణంగా దిగుబడిపై ప్రభావాన్ని భర్తీ చేయడం ద్వారా వ్యాపార వాల్యూమ్‌లలో గణనీయమైన వృద్ధిని చూస్తాయి. ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ సంజీవటియాల్ అన్నారు.డిపాజిట్లు 22 శాతం పెరిగి రూ.32,514 కోట్లకు చేరాయి. తక్కువ-ధర కరెంట్ ఖాతా పొదుపు ఖాతా () డిపాజిట్లు గత ఏడాదికాలంతో పోలిస్తే 27 శాతం పెరిగి రూ.8,334కోట్లకు చేరాయి. యొక్క నిష్పత్తి మార్చి 2024 నాటికి 26.5 శాతంతో పోలిస్తే జూన్ 2024 నాటికి 25.6 శాతంగాఉంది.దాని స్థూల నిరర్థక ఆస్తులు () మార్చి 2024లో 2.1 శాతంనుండిజూన్ 2024లో 2.3 శాతానికి తగ్గాయి. మార్చి 2024లో 0.3 శాతంగా ఉన్న నికరలు సమీక్షిస్తున్న త్రైమాసికంలో 0.4 శాతానికి పడిపోయాయి. సార్వత్రిక బ్యాంక్ లైసెన్స్ కోసం ఆగస్ట్-ఆఖరులోగా దరఖాస్తు చేసుకోవాలి స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ సంజయ్ అగర్వాల్ గురువారం మాట్లాడుతూ, రుణదాత వచ్చే నెలలోకి యూనివర్సల్ బ్యాంక్ లైసెన్స్ కోసం దరఖాస్తు చేయనున్నట్లు తెలిపారు. బోర్డు యూనివర్సల్ లైసెన్స్ కోసం వెళ్లాలని నిర్ణయించుకుంది. ఛైర్మన్ హెచ్ ఆర్ఖాన్ నేతృత్వంలోని కమిటీని ఆమోదించింది, అని అగర్వాల్‌కి చెప్పారు. దరఖాస్తు ప్రక్రియను కమిటీ పర్యవేక్షిస్తుందని తెలిపారు. దరఖాస్తులను దాఖలు చేయడంలో సహాయపడేందుకు బ్యాంక్ ఒక జంట కన్సల్టెంట్‌లను నియమించిందని ఆయన చెప్పారు.మేము రాబోయే నాలుగు వారాల్లో దాఖలు చేయగలము. ఆగస్టు చివరినాటికి ఉండవచ్చు, అన్నారాయన.సాధారణ లేదా సార్వత్రిక బ్యాంకులుగా మారడానికి కనీస నికర విలువ రూ. 1,000 కోట్లతో సహా నిర్దిష్ట ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న చిన్న ఆర్థిక బ్యాంకుల నుండి ఏప్రిల్‌లో దరఖాస్తులను ఆహ్వానించింది.నవంబర్ 2014లో ప్రైవేట్ రంగంలో చిన్న ఫైనాన్స్ బ్యాంకుల () లైసెన్సింగ్ కోసంం మార్గదర్శకాలను జారీచేసింది. యొక్క ఏప్రిల్ మార్గదర్శకాల ప్రకారం, సార్వత్రిక బ్యాంక్‌గా మారాలని లక్ష్యంగాపెట్టుకున్న మునుపటి త్రైమాసికం చివరిలో (ఆడిట్ చేయబడింది) కనీస నికర విలువరూ. 1,000 కోట్లు కలిగి ఉండాలి. బ్యాంక్ షేర్లు గుర్తింపు పొందిన వాటిపై జాబితా చేయబడి ఉండాలి స్టాక్ మార్పిడి. ఇది గత రెండు ఆర్థిక సంవత్సరాల్లో నికర లాభం, గత రెండు ఆర్థిక సంవత్సరాల్లో స్థూల, నికర వరుసగా 3 శాతం, 1 శాతం కంటే తక్కువ లేదా సమానంగా ఉండాలి.



కాప్రా మేజర్ న్యూస్.. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ తెలంగాణ ప్రజలకు సంతృాఎప్తికరంగా ఉందని కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణ రాజ్ శివమణి పేర్కొన్నారు శుక్రవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయం వద్ద నగర మేయర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో గ్రేటర్ కాంగ్రెస్ కార్పొరేటర్లు సంబరాలు నిర్వహించారు ఈ సందర్భంగా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు అన్ని రంగాలలో ప్రాముఖ్యత కల్పిస్తూ ప్రవేశపెట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్పొరేటర్లు పాల్గొన్నారు

## వైభవంగా శ్రీశ్రీశ్రీ గ్రామ దేవత బొడ్రాయి నాభిశిల పునః ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 126 జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి మైసమ్మ నగర్ లో శుక్రవారం శ్రీశ్రీ శ్రీ గ్రామ దేవత బొడ్రాయి నాభిశిల పునః ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి ముఖ్య అతిధిగా విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ దేవత ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహేందర్, సురేష్ రెడ్డి,పరశురామ్, పత్తి సతీష్, సాయినాథ్ నేత, నార్లకంటి దుర్గయ్య, నార్లకంటి ప్రతాప్, సాయిలు, నాగదీప్ గౌడ్, మహేష్, శ్రవణ్, శివ, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ అసిస్టెంట్లను బదిలీ చేసిన రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ కమీషనర్ డా. జ్యోతి బుద్ధ ప్రకాష్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: రాష్ట్ర వ్యాప్తంగా రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖలో సీనియర్ అసిస్టెంట్లుగా విధులు నిర్వహిస్తున్న వారిని ఆ శాఖ కమీషనర్ డా. జ్యోతి బుద్ధ ప్రకాష్ బదిలీ ప్రక్రియకు ఈనెల 20వ తేదిన శ్రీకారంచుట్టారు. అందులో భాగంగా బదిలీ అయిన సీనియర్ అసిస్టెంట్లు తమకే కేటాయించిన కార్యాలయాల్లో రాష్ట్ర వ్యాప్తంగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. బదిలీ అయిన సీనియర్ అసిస్టెంట్ల బదిలీకి సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి......

**జోన్-2 పరిధిలో సీనియర్ అసిస్టెంట్లుగా పనిచేసి బదిలీ అయిన వివరాలు.....**

ఆదిలాబాద్ (ఎబి) ఆర్.ఓ. కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సీనియర్ అసిస్టెంట్లు కె. చంద్రశేఖర్,ఈ.వి. మురళికృష్ణలను నిజామాబాద్ (ఎబి)ఆర్.ఓ. కార్యాలయానికి బదిలీ చేశారు. ఆదిలాబాద్ (ఓబి) ఆర్.ఓ.లో ఉన్న సిహెచ్. కవితను,నిజామాబాద్ ఎం.వి. అండ్ (ఎ) కార్యాలయానికి,ఆదిలాబాద్ ఆర్.ఓ.(ఎబి)లో విధులు నిర్వహిస్తున్న బి. సుజాత,నిజామాబాద్ ఆర్.ఓ. (ఎబి)కార్యాలయానికి,ఇదే కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఎస్.చంద్రశేఖర్‌ను నిజామాబాద్ (ఒబి)ఆర్.ఓ. కార్యాలయానికి బదిలీ అయ్యారు. నిజామాబాద్ ఆర్.ఓ. (ఎబి) కార్యాలయంలో పనిచేస్తున్న హబీబ్ షేఖ్‌ను,నిజామాబాద్ (ఎబి)ఆర్.ఓ. కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఆదిలాబాద్ ఏ.ఆర్.సి.లో విధులు నిర్వహిస్తున్న కె. రవికాంత్‌ను,నిజామాబాద్ డి.ఐ.జి. కార్యాలయంకు, నిర్మల్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలోనున్న పి. వెంకటరమణను,బోధన్ ఎస్.ఆర్.ఓ కార్యాలయానికి,కోరుట్ల ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలోనున్న ఏ.శ్రీధర్ రాజును, ఎస్.ఆర్.ఓ.నిజామాబాద్ రూరల్‌కు,నిజామాబాద్ (ఓబి) ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న ఏ.సురేష్‌ను,ఆదిలాబాద్ (ఎబి)ఆర్.ఓ. కార్యాలయానికి, నిజామాబాద్ (ఎబి) ఆర్.ఓ. కార్యాలయంలోనున్న జి. శ్రీలతను,ఆదిలాబాద్ ఎం.వి.అండ్ ఆడిట్‌కు,నిజామాబాద్ (ఎబి)ఆర్.ఓ.లో పనిచేస్తున్న పి. వాసుకీని,ఆదిలాబాద్ (ఎబి)ఆర్.ఓ. కార్యాలయానికి,నిజామాబాద్ (ఎబి) ఆర్.ఓ. కార్యాలయంలోనున్న ఎ.ఆర్.స్వామిదాస్‌ను,నిర్మల్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి,బోధన్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న పి. విజయ్‌కృష్ణను,ఆదిలాబాద్ (ఎబి)ఆర్.ఓ. కార్యాలయానికి,నిజామాబాద్ (ఎబి)ఆర్.ఓ. కార్యాలయంలోనున్న బి. ప్రవీణ్‌ను,ఆదిలాబాద్ (ఎబి)ఆర్.ఓ. కార్యాలయానికి,నిజామాబాద్ ఏ.ఆర్.సి.లో విధులు నిర్వహిస్తున్న బి. ప్రవీణ్‌కుమార్‌ను,ఆదిలాబాద్ ఏ.ఆర్.సి.కి,ఆర్మూర్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న ఎం. వేంకటేష్‌ను,కోరుట్ల ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి,నిజామాబాద్ రూరల్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలోనున్న ఎం. కిరణ్‌కుమార్‌ను,జగిత్యాల ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి,నిజామాబాద్ డి.ఐ.జి. కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న కె.శ్రీనివాస్‌రెడ్డిని,ఆదిలాబాద్ (ఎబి) ఆర్.ఓ. కార్యాలయానికి బదిలీ చేశారు. **జోన్-3 పరిధిలో సీనియర్ అసిస్టెంట్లుగా పనిచేసి బదిలీ అయిన వివరాలు.....** కరీంనగర్ ఎం.వి.అండ్ ఏ.కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న డి. విజయ్ భాస్కర్‌ను,కరీంనగర్ డి.ఐ.జి. కార్యాలయంకు,కరీంనగర్ రూరల్ ఎస్.ఆర్.ఓ.లో పనిచేస్తున్న ఎం.ఏ.జావిద్‌ను,నర్సాపూర్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో,కరీంనగర్ (ఎబి) ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న మహ్మద్ తాజుద్దీన్‌ను,సిద్ధిపేట్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి,కరీంనగర్ (ఎబి)ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న ఎస్. కిరణ్‌కుమార్‌ను,మెదక్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి,కరీంనగర్ (ఎబి) ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న కె. విజయను,హుజురాబాద్ కార్యాలయానికి,కరీంనగర్ ఎం.వి. అండ్ ఎ. కార్యాలయంలో పనిచేస్తున్న కె. రాజిరెడ్డిని,కరీంనగర్ (ఎబి) ఆర్.ఓ. కార్యాలయానికి,కరీంనగర్ (ఒబి)ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న కె. అనంత రాణిని,కరీంనగర్ ఎం.వి. అండ్ ఆడిట్‌కు,కరీంనగర్ (ఓబి) ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న మహ్మద్ ఇబ్రహీం సోహెల్‌ను,తూప్రాన్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి,హుజురాబాద్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న యు. రవీందర్‌ను,కరీంనగర్ (ఎబి)ఆర్.ఓ. కార్యాలయానికి,మెదక్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న ఏ. రఘుపతిని,కరీంనగర్ (ఎబి) ఆర్.ఓ. కార్యాలయానికి,సిద్ధిపేట్ రూరల్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న ఆయేషా తబస్సుమ్‌ను,కరీంనగర్ రూరల్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి,సిద్ధిపేట్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న ఎన్. దివ్యను,కరీంనగర్ (ఒబి)ఆర్.ఓ. కార్యాలయానికి బదిలీ చేశారు.

**జోన్-4 పరిధిలో సీనియర్ అసిస్టెంట్లుగా పనిచేసి బదిలీ అయిన వివరాలు.** ఖమ్మం (ఎబి) ఆర్.ఓ. కార్యాలయంలోనున్న ఎస్. కిరణ్‌కుమార్‌ను,వరంగల్ (ఒబి) ఆర్.ఓ. కార్యాలయంకు,ఖమ్మం (ఎబి)ఆర్.ఓ. కార్యాలయంలోనున్న ఎస్.కె. నస్రీన్‌ను,వరంగల్ (ఒబి) ఆర్.ఓ. కార్యాలయంకు, ఖమ్మం (ఎబి) ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న కె. కరుణను,వరంగల్ (ఎబి) ఆర్.ఓ. కార్యాలయంకు,ఖమ్మం (ఎబి) ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న పి. రాంకుమార్‌ను,వరంగల్ డి.ఐ.జి.కార్యాలయానికి,ఖమ్మం (ఎబి)ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న ఆర్. వెంకట్‌లాల్‌ను,వరంగల్ ఫోర్ట్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి,ఖమ్మం ఎం.వి. అండ్ ఆడిట్‌లో పనిచేస్తున్న పి. హేమలతను,వరంగల్ ఏ.ఆర్.సి. కార్యాలయానికి, కల్లూరు ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న వి. సతీష్‌రెడ్డిని, వరంగల్ (ఎబి)ఆర్.ఓ. కార్యాలయానికి,ఖమ్మం (ఎబి)ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న కె. విజయ్‌ను,వరంగల్ డి.ఐ.జి. కార్యాలయానికి, ఖమ్మం (ఎబి)ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న మహ్మద్ జానీ పాషను,వరంగల్ ఎం.వి. అండ్ ఆడిట్‌కు,కొత్తగూడెం ఎస్.ఆర్.ఒ.కార్యాలయంలో పనిచేస్తున్న బి. రామకృష్ణను,వరంగల్ (ఎబి) ఆర్.ఓ. కార్యాలయానికి, వైరా ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న ఎస్.కె.ఖాదీర్‌ను,వరంగల్ (ఎబి)ఆర్.ఓ. కార్యాలయంకు, ఖమ్మం (ఓబి)ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న వి. ప్రశాంతిని,వరంగల్ ఏ.ఆర్.సి.కి,ఖమ్మం (ఒబి) ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న కె. కిరణ్‌ను,వరంగల్ (ఎబి) ఆర్.ఓ. కార్యాలయంకు, వరంగల్ డి.ఐ.జి. కార్యాలయంలో పనిచేస్తున్న వి. మురళికృష్ణను,ఖమ్మం (ఎబి)ఆర్.ఓ. కార్యాలయానికి,వరంగల్ డి.ఐ.జి. కార్యాలయంలో పనిచేస్తున్న పి. స్వర్ణలతను, ఖమ్మం (ఎబి)ఆర్.ఓ. కార్యాలయానికి, వరంగల్ ఎం.వి. అండ్ ఆడిట్ కార్యాలయంలో పనిచేస్తున్న డి. మునీందర్‌ను,ఖమ్మం (ఓబి)ఆర్.ఓ. కార్యాలయానికి,వరంగల్ ఏ.ఆర్.సి. కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న జి. జయశ్రీని,ఖమ్మం (ఒబి)ఆర్.ఓ. కార్యాలయానికి, వరంగల్ (ఎబి)ఆర్.ఓ. కార్యాలయంలో పని చేస్తున్న బి. రాజేష్‌ను,కల్లూరు ఎస్.ఆర్. ఓ. కార్యాలయానికి,వరంగల్ (ఎబి)ఆ ర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న కె.రాజేష్‌ను,ఖమ్మం (ఎబి)ఆర్.ఓ. కార్యాల యానికి,వరంగల్ (ఎబి)ఆ ర్.ఓ..కార్యాలయంలో పనిచేస్తున్న ఎన్.భూపాల్ కర్ణను,ఖమ్మం రూరల్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి, వరంగల్ (ఒబి) ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న కె.ఆర్.సునీల్‌కుమార్ ను,మధిర ఎస్. ఆర్.ఓ.కార్యాల యానికి,వరంగల్ (ఎబి)ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న జి. రంజిత్ రాయ్‌ను, కొత్తగూడెం ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి,వరంగల్ (ఓబి)ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న పి. శ్రీనివాస్‌ను,ఖమ్మం ఏ.ఆర్.సి. కార్యాలయానికి,వరంగల్ ఫోర్ట్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న సి. ప్రవీణ్‌కుమార్,ఖమ్మం (ఎబి)ఆర్.ఓ. కార్యాలయానికి,వరంగల్ (ఎబి)ఆర్.ఓ.కార్యాలయంలో పనిచేస్తున్న ఎం. కార్తీక్‌ను, వరంగల్ డి.ఐ.జి. కార్యాలయంలో పనిచేస్తున్న కె. జ్యోతి లక్ష్మిని,ఖమ్మం ఎం.వి. అండ్ ఆడిట్‌కు బదిలీ అయ్యారు.

**జోన్-5 పరిధిలో సీనియర్ అసిస్టెంట్లుగా పనిచేసి బదిలీ అయిన వివరాలు.....**

సూర్యాపేట్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న వి.శ్రీనివాస్ శర్మను,నల్గొండ (ఎబి)ఆర్.ఓ. కార్యాలయానికి,నల్గొండ ఎం.వి.అండ్ ఆడిట్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న వి. వరప్రసాద్‌ను,కోదాడ ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి,నల్గొండ (ఎబి)ఆర్.ఓ. కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న డి.మహేందర్‌రెడ్డిని,నల్గొండ ఎం.వి. అండ్ ఏ. కార్యాలయానికి, నల్గొండ (ఎబి) ఆర్.ఓ. కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న డి.శ్రీవాణిని,బీబీనగర్ ఎస్.ఆర్.ఒ. కార్యాలయానికి,మిర్యాలగూడ ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఏ.ఆజయ్‌ను,భువనగిరి ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి,బీబీనగర్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న పి.గోపిని,నల్గొండ ఏ.ఆర్.సి. కార్యాలయానికి,దేవరకొండ ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న కె.వెంకట్‌రెడ్డిని,నల్గొండ (ఎబి)ఆర్.ఓ. కార్యాలయానికి,కోదాడ ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న మహ్మద్ షఫీని,మిర్యాలగూడ ఎస్.ఆర్.ఓ.. కార్యాలయానికి,నల్గొండ ఏ.ఆర్.సి. కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న కె. లింగయ్యను,సూర్యపేట్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి,నల్గొండ (ఒబి) ఆర్.ఓ. కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న మహ్మద్ ఖాదర్ పాషను,దేవరకొండ ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి,భువనగిరి ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఏ. వేంకటేశ్వర్లును,నల్గొండ (ఎబి)ఆర్.ఓ. కార్యాలయానికి,నల్గొండ (ఎబి)ఆర్.ఓ. కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న జి. అంబేద్కర్ బాబూరావును,యాదగిరిగుట్ట ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి,యాదగిరిగుట్ట ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న పిఎస్‌హెచ్‌కె. పండరినాథ్‌ను,నల్గొండ (ఓబి) ఆర్.ఓ. కార్యాలయంకు బదిలీ చేశారు.

**జోన్-6 పరిధిలో సీనియర్ అసిస్టెంట్లుగా పనిచేసి బదిలీ అయిన వివరాలు.....**

వల్లభ్‌నగర్ ఎస్.ఆర్.ఓ.కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సయ్యద్ మాజీదుల్లా హుస్సేనీ (ముజీబ్)ను హైదరాబాద్ (ఎబి) ఆర్.ఓ. కార్యాలయానికి,చేవెళ్ళ ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న జె. విష్ణువర్ధన్ గౌడ్‌ను,సంగారెడ్డి (ఎబి)ఆర్.ఓ. కార్యాలయానికి,వనస్థలిపురం ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న ఐ.ఏ. రాజ్‌కుమార్‌ను,సంగారెడ్డి (ఎబి)ఆర్.ఓ. కార్యాలయానికి,శేరిలింగంపల్లి ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న వి. శేఖర్‌రెడ్డిని,సంగారెడ్డి (ఎబి)ఆర్.ఓ. కార్యాలయానికి,శంషాబాద్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న మహ్మద్ మునీర్ సిద్ధిఖీని,సంగారెడ్డి (ఎబి)ఆర్.ఓ. కార్యాలయానికి,గోల్కొండ ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న మహ్మద్ అన్వర్ ఉల్ హాక్‌ను,రంగారెడ్డి (ఎబి) ఆర్.ఓ. కార్యాలయానికి,గండిపేట్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న కె. విజయకుమారిని,మేడ్చల్ మల్కాజిగిరి ఏ.ఆర్.సి. కార్యాలయానికి, గోల్కొండ ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న షేఖ్ జియాఉద్దీన్ అహ్మద్‌ను, సంగారెడ్డి ఎం.వి.అండ్ ఆడిట్‌కు,ఆజంపురా ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న ఈ. నరేష్‌గౌడ్‌ను, రంగారెడ్డి ఎం.వి. అండ్ ఆడిట్ కార్యాలయానికి,కాప్రా ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఫర్హా అంజుమ్‌ను,హైదరాబాద్ ఎం.వి. అండ్ ఆడిట్‌కు,ఎస్.ఆర్.నగర్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న కె. మదన్‌రాజ్‌ను,మేడ్చల్ మల్కాజిగిరి ఎం.వి. అండ్ ఆడిట్ కార్యాలయానికి,చిక్కడ్‌పల్లి ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న జి. సుశీల్‌రాజ్‌ను,రంగారెడ్డి (ఎబి)ఆర్.ఓ. కార్యాలయానికి,మారెడ్‌పల్లి ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న కె. వెంకటరమణను,మేడ్చల్-మల్కాజిగిరి (ఎబి) ఆర్.ఓ.కార్యాలయానికి,బోయిన్‌పల్లి ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న డి. శ్రీనివాస్‌ను, చేవెళ్ళ ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి,హైదరాబాద్ (సౌత్) (ఒబి) ఆర్.ఓ. కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న బి. సందీప్‌కుమార్‌ను,మేడ్చల్-మల్కాజిగిరి (ఎబి) ఆర్.ఓ. కార్యాలయానికి,హైదరాబాద్ (ఓబి)డి.ఆర్. షఫిఉల్లా ఖాన్‌ను, రంగారెడ్డి (ఎబి)ఆర్.ఓ. కార్యాలయానికి,రంగారెడ్డి (ఓబి) ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న జి. ప్రవీణ్‌కుమార్‌ను,మేడ్చల్-మల్కాజ్‌గిరి (ఎబి) ఆర్.ఓ. కార్యాలయానికి,ఎల్.బి.నగర్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న ఎన్. అర్విందకుమార్‌ను,మారెడ్‌పల్లి ఏ.ఆర్.సి. కార్యాలయంకు,కుత్బుల్లాపూర్ ఎస్.ఆర్.ఓ.కార్యాలయంలో పనిచేస్తున్న డి. సోనీని,రంగారెడ్డి (ఎబి)ఆర్.ఓ. కార్యాలయానికి,బాలానగర్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న పి. రమేష్‌కుమార్‌ను,హైదరాబాద్ ఏ.ఆర్.సి. కార్యాల యానికి,సరూర్‌నగర్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న ఏ.రాధికను,హైదరాబాద్ డి.ఐ.జి. కార్యాలయానికి,ఇబ్రహీంపట్నం ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న ఎస్. వాణిని,మేడ్చల్-మల్కాజిగిరి డి.ఐ.జి. కార్యాలయానికి,మల్కాజ్‌గిరి ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న ఆర్. అమర్‌నాథ్‌ను,హెచ్.ఓ.డి.టు రిపోర్ట్ విభాగానికి,చంపాపేట్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న ఎన్. భాస్కర్‌ను,హైదరాబాద్ సౌత్ (ఎబి) ఆర్.ఓ.కార్యాలయానికి,కూకట్‌పల్లి ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తు పి. రాము యాదవ్‌ను,హైదరాబాద్ సౌత్ (ఎబి)ఆర్.ఓ. కార్యాలయానికి,ఉప్పల్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న సయ్యద్ ఇస్మాయిల్‌ను,గోల్కొండ ఏ.ఆర్.సి. కార్యాలయానికి,నారాపల్లి ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న ఈ. పాండును,రాజేందర్‌నగర్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి, కీసర ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న కె. రవి కిరణ్‌ను,హైదరాబాద్ స్టాంప్ కౌంటర్‌కు,ఫరూఖ్‌నగర్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న బి. నవీన్‌కుమార్‌ను,హైదరాబాద్ (ఎబి) ఆర్.ఓ. కార్యాలయంలో,మహేశ్వరం ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న సి. అనిల్‌కుమార్‌ను,ఘట్‌కేసర్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి,శంకర్‌పల్లి ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న టి. శ్రీలతను,బోయిన్‌పల్లి ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి,చార్మినార్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న అల్లం నర్మదను,గండిపేట్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి,పెద్ద అంబర్‌పేట్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న టి. పాండు రంగారెడ్డిని,సికింద్రాబాద్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయంకు, రంగారెడ్డి ఎం.వి.అండ్ ఆడిట్ కార్యాలయంలో పనిచేస్తున్న మహ్మద్ హాజీని,కుత్బుల్లాపూర్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి,రంగారెడ్డి (ఎబి) ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న ఏ. అనిల్‌కుమార్‌ను,దూద్‌బౌలి ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి,హైదరాబాద్ (సౌత్) (ఎబి) ఆర్.ఓ.కార్యాలయంలో పనిచేస్తున్న ఆఫ్జల్ బేగంను,శంషాబాద్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి,హైదరాబాద్ (సౌత్) ఆర్.ఓ. (ఎబి) కార్యాలయంలో పనిచేస్తున్న టి.ఎన్.వి.ఎల్.ఏ.వి. తయారమ్మను,రంగారెడ్డి డి.ఐ.జి. కార్యాలయంకు, మారెడ్‌పల్లి ఏ.ఆర్.సి. కార్యాలయంలో పనిచేస్తున్న ఓ. బాలకృష్ణను,మహేశ్వరం ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి,హైదరాబాద్ (ఎబి)డి.ఆర్. కార్యాలయంలో పనిచేస్తున్న ఎం.ఏ. ముజీబ్‌ను,వల్లభ్‌నగర్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి,హైదరాబాద్ (సౌత్) ఆర్.ఓ. (ఎబి) కార్యాలయంలో పనిచేస్తున్న జె.గురు సాయి రాజ్‌ను, రంగారెడ్డి (ఓబి)ఆర్.ఓ. కార్యాలయానికి,మేడ్చల్-మల్కాజిగిరి డి.ఐ.జి. కార్యాలయంలో పనిచేస్తున్న ఎం.కె. రాం భూపాల్‌ను,రంగారెడ్డి డి.ఐ.జి. కార్యాలయానికి,రంగారెడ్డి (ఎబి)ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న జి. సూరయ్యను,హైదరాబాద్ డి.ఐ.జి. కార్యాలయంకు,రంగారెడ్డి (ఆర్.అండ్ ఎస్.)డి.ఐ.జి. కార్యాలయంలో పనిచేస్తున్న పి. శ్రీనివాస్‌రెడ్డిని,చిక్కడపల్లి ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి,హైదరాబాద్ డి.ఆర్. (ఎబి) కార్యాలయంలో పనిచేస్తున్న వి. అనితకుమారిని,మేడ్చల్-మల్కాజిగిరి డి.ఐ.జి. కార్యాలయానికి,పటన్‌చెరువు (ఎబి)ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న సయ్యద్ నసీరుద్దీన్‌ను,చార్మినార్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి,అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ (గోల్కొండ )లో పనిచేస్తున్న వి. సునీల్‌కుమార్‌ను,మేడ్చల్-మల్కాజిగిరి (ఓబి) ఆర్.ఓ. కార్యాలయానికి,హైదరాబాద్ (ఆర్. అండ్ ఎస్) డి.ఐ.జి. కార్యాలయంలో పనిచేస్తున్న డి. శివకుమార్‌ను,వనస్థలిపురం ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి, మేడ్చల్-మల్కాజిగిరి ఏ.ఆర్.సి. కార్యాలయంలో పనిచేస్తున్న సాలేహా ఖదీర్‌ను,ఆజంపురా ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి,మేడ్చల్ ఎబి ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న పి. వికాస్‌రెడ్డిని,షాద్‌నగర్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి,సంగారెడ్డి ఎం.వి. అండ్ ఆడిట్ కార్యాలయంలో పనిచేస్తున్న ఎం. అనితను,కూకట్‌పల్లి ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి, హైదరాబాద్ (ఆర్.అండ్ ఎస్.)డి.ఐ.జి. కార్యాలయంలో పనిచేస్తున్న కె. వినోద్‌కుమార్,కీసర ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి,హైదరాబాద్ (ఎబి) ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న షానవాజ్ సుల్తానాను,ఎల్.బి.నగర్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి, హైదరాబాద్ (ఎబి) ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న మీర్ సాబేర్ అలీని,శేరిలింగంపల్లి ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి, హైదరాబాద్ (ఎబి) ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న ఐ.రాకేష్‌ను, ఇబ్రహీంపట్నం ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి,హైదరాబాద్ స్టాంప్ కౌంటర్ ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న మహ్మద్ మహమూద్‌ను,కాప్రా ఎస్.ఆర్.ఒ. కార్యాలయానికి, మేడ్చల్-మల్కాజిగిరి (ఎబి) ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న కె.రాఘవేందర్‌రెడ్డిని,సంగారెడ్డి ఏ.ఆర్.సి. కార్యాలయానికి,రంగారెడ్డి ఏ.ఆర్.సి. కార్యాలయంలోనున్న షేక్ అన్వరుల్లాను,ఎస్.ఆర్.నగర్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి,మేడ్చల్-మల్కాజిగిరి (ఎబి )ఆర్.ఓ.కార్యాలయంలోనున్న పి. పరమేశ్వర్‌ను,చంపాపేట్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి,మేడ్చల్-మల్కాజిగిరి (ఎంవి అండ్ ఏ) డి.ఆర్. కార్యాలయంలో పనిచేస్తున్న జి.కె. సాయినాథ్‌ను,మారెడ్‌పల్లి ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి,హైదరాబాద్ డి.ఐ.జి. కార్యాలయంలోనున్న మహ్మద్ పర్వాజుద్దీన్ నవాజ్‌ను,రంగారెడ్డి ఏ.ఆర్.సి.కార్యాలయానికి,హైదరాబాద్ (ఎం.వి. అండ్ ఏ.) డి.ఆర్. కార్యాలయంలోనున్న వై. ముత్యాలును,ఫరూఖ్‌నగర్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి,పటన్‌చెరువు ఆర్.ఓ. కార్యాలయంలోనున్న నిలుఫా రాణిని,మల్కాజిగిరి ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి,పటన్‌చెరువు ఆర్.ఓ. కార్యాలయంలోనున్న కె. సురేష్‌ను,ఉప్పల్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి,పటన్‌చెరువు ఆర్.ఒ. కార్యాలయంలోనున్న ఆర్. నాగమణిని,శంకర్‌పల్లి ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి,పటన్‌చెరువు (ఎబి) ఆర్.ఓ.లో పనిచేస్తున్న మహ్మద్ గయాసుద్దీన్‌ను,బాలానగర్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి,రంగారెడ్డి డి.ఐ.జి. కార్యాలయంలోనున్న సి. నట్‌రాజ్‌ను,హైదరాబాద్ (ఒబి)ఆర్.ఓ. కార్యాలయానికి, రంగారెడ్డి (ఎబి) ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న ఎన్.కిషన్ ప్రసాద్‌ను,హైదరాబాద్ డి.ఐ.జి. కార్యాలయానికి బదిలీ చేశారు. **జోన్-7 పరిధిలో సీనియర్ అసిస్టెంట్లుగా పనిచేసి బదిలీ అయిన వివరాలు.....** మహబూబ్‌నగర్ (ఎబి) ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న పి. కృష్ణవేణిని,మహబూబ్‌నగర్ (ఒబి) ఆర్.ఓ. కార్యాలయానికి,మహబూబ్‌నగర్ (ఎబి) ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న జి.వేంకటేశ్వర్లును,జడ్చర్ల ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి,జడ్చర్ల ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలోనున్న ఎం. భాగ్యలక్ష్మిని ,మహబూబ్‌నగర్ (ఎబి) ఆర్.ఓ. కార్యాలయానికి,మహబూబ్‌నగర్ ఎంవి అండ్ ఏ.కార్యాలయంలోనున్న డి. కృష్ణంరాజును, మహబూబ్‌నగర్ (ఎబి) ఆర్.ఓ. కార్యాలయానికి, మహబూబ్‌నగర్ (ఎబి) ఆర్.ఓ. కార్యాలయంలోనున్న కె. ప్రకాశ్‌ను,మహబూబ్‌నగర్ ఎంవి అండ్ ఏ.కార్యాలయంకు బదిలీ అయ్యారు.

సూర్య

శనివారం
27 జూలై 2024

## అడ్వాన్స్‌డ్ స్టేజ్ ఎండోమెట్రియోసిస్ అండ్ ఇన్‌ఫెర్టిలిటీ : ఎ జర్నీ ఆఫ్ హోప్ అండ్ మెడికల్ ఎక్సలెన్స్

హైదరాబాద్, మేజర్‌న్యూస్: తమాతృత్వం వైపు సుదీర్ఘమైన, సవాలుతో కూడిన ప్రయాణంలో ఉన్న ఒక మహిళ కోసం స్థితి స్థాపకత, ఆశ యొక్క కథ విప్పింది. 34 సంవత్సరాల వయస్సులో, ఆమె ఎనిమిది సంవత్సరాల పాటు వంధ్యత్వంతో పోరాడుతోంది, ఈ పోరాటం ఆమె బలం, సహనం, సంకల్పాన్ని పరీక్షించింది. ఆమె వైద్య చరిత్ర ద్వారా మహిళ ప్రయాణం సంక్లిష్టంగా ఉంది. ఆమె ఇంతకు ముందు కోచ్ వ్యాధితో బాధపడుతోంది, దీనిని క్షయవ్యాధి అని కూడా పిలుస్తారు, ఇది పిల్లల కోసం ఆమె అన్వేషణలో సంక్లిష్టత యొక్క మరొక పొరను జోడించింది. అయినప్పటికీ, ఆమె తన మాతృత్వం కోసం సాధ్యమైన ప్రతి మార్గాన్ని అనుసరించి, నిరుత్సాహంగా ఉండిపోయింది.ఆమె ప్రయాణంలో ఒక కీలకమైన దశ లాప్రోహిస్టెరోస్కోపీ చేయించుకోవడం, ఆమె వైద్యులు ఆమె గర్భాశయం, ఫెలోపియన్ ట్యూబ్‌ల లోపలి భాగాన్ని పరీక్షించి, చికిత్స చేసేందుకు అనుమతించిన శస్త్రచికిత్సా ప్రక్రియ. ఈ ప్రక్రియలో, వారు ద్వైపాక్షిక హైడ్రోసల్పింక్స్‌ను కనుగొన్నారు, ఇది ఫెలోపియన్ ట్యూబులు నిరోధించబడి ద్రవంతో నిండి ఉంటుంది. ఈ పరిస్థితి తొలగించబడింది, ప్రభావిత ట్యూబ్‌లను తీసివేసి, తద్వారా ఆమె గర్భధారణ మార్గంలో ఒక ముఖ్యమైన అడ్డంకిని తొలగించారు.లాప్రోహిస్టెరోస్కోపీతో పాటు, హిస్టెరోస్కోపీ నిర్వహించబడింది, ఈ సమయంలో పాలిప్స్ కనుగొనబడింది. ఆమె గర్భాశయం నుండి తొలగించబడింది. ఈ పాలిప్స్ విజయవంతమైన గర్భధారణకు మరొక సంభావ్య అవరోధంగా ఉండవచ్చు. ఆమె చికిత్స యొక్క తదుపరి దశ కోసం ఆమె శరీరాన్ని సిద్ధం చేయడంలో వాటి తొలగింపు కీలకమైన దశ.ఈ అడ్డంకులను పరిష్కరించడంతో, ఆమె వైద్యులు ఇంట్రాసైటోప్లాస్మిక్ స్పెర్మ్ ఇంజెక్షన్‌తో ఇన్ విట్రో ఫెర్టిలైజేషన్‌ని సిఫార్సు చేశారు, ఫలదీకరణం సులభతరం చేయడానికి ఒక స్పెర్మ్‌ను నేరుగా గుడ్డులోకి ఇంజెక్ట్ చేయడం ఈ టెక్నిక్. ఆమె శస్త్ర చికిత్సలు జరిగిన ఒక నెల తర్వాత, ప్రక్రియ నిర్వహించబడింది. ఆమె ఫలితాల కోసం ఆత్రుతగా ఎదురుచూసింది.నిరీక్షణ, ఆశతో గర్భ పరీక్ష రోజు వచ్చేసింది. సంవత్సరాల తరబడి నిరాశ, హృదయ వేదన తర్వాత, ఆమె అందుకున్న వార్త అద్భుతంగా ఏమీ లేదు: పరీక్ష సానుకూలంగా ఉంది. ఆమె గర్భవతి.సంతానలేమితో ఇలాంటి పోరాటాలను ఎదుర్కొంటున్న ఎందరికో ఈ విజయగాథ ఆశాజ్యోతి. ఇది పట్టుదల యొక్క ప్రాముఖ్యత, సమగ్ర వైద్య సంరక్షణ, అటువంటి అద్భుతాలను సాధ్యం చేసే పునరుత్పత్తి సాంకేతికతలో పురోగతిని హైలైట్ చేస్తుంది. సవాళ్లు మరియు ఎదురుదెబ్బలతో నిండిన ఆమె ప్రయాణం, చివరికి రాబోయే మాతృత్వం యొక్క ఆనందానికి దారితీసింది, సంకల్పం, సరైన మద్దతుతో, చాలా భయంకరమైన అడ్డంకులను కూడా అధిగమించవచ్చని వివరిస్తుంది.

# సిల్వర్ డేల్ స్కూల్ గుర్తింపును రద్దు చేయాలి

–విద్యార్థులను, తల్లిదండ్రులను మోసం చేస్తున్న సిల్వర్ డేల్ స్కూల్ –ఇంటర్నేషనల్ స్కూల్ పేరుతో మోసం – విద్యార్థుల నుంచి వేల రూపాయాలు దండుకుంటున్న స్కూల్




చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 26) ఃఇంటర్నేషనల్ స్కూల్ పేరుతో విద్యార్థులను, తల్లిదండ్రులను మోసం చేస్తున్న సిల్వర్ డేల్ స్కూల్ గుర్తింపును రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ ప్రధాన కార్యదర్శి అరుణ్‌కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం చేవెళ్లలోని సిల్వర్ డేల్ స్కూల్ ఆవరణలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... చేవెళ్ల మండల కేంద్రంలోని సిల్వర్ డేల్ స్కూల్‌లో పుస్తకాల దందా కొనసాగుతుందనే విషయాన్ని ఇటీవల పత్రికాల్లో రావడంతో పాఠశాలను తనిఖీ చేయడం జరిగిందన్నారు. ఇంటర్నేషనల్ స్కూల్ గుర్తింపు తదితర విషయాలపై స్కూల్ యాజమాన్యాన్ని విచారిస్తే అసలు విషయం బయటపడిందన్నారు. ఇంటర్నేషనల్ స్కూల్‌పేరుతో విద్యార్థులను, తల్లిదండ్రులను మోసం చేసి అడ్మిషన్లు తీసుకుని వేల రూపాయాలు వసూల్ చేస్తున్నారని మండిపడ్డారు. పాఠశాలలో మౌలిక సదుపాయాలైన మరుగుదొడ్లు, మూత్రశాలలు, క్రీడా ప్రాంగణం లేదని, అర్హత పొందిన ఉపాధ్యాయులు లేరని మండిపడ్డారు. ఇంటర్నేషనల్ స్కూల్ పేరుతో మోసం చేస్తున్న యాజమాన్యంపై కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఇదే విషయంపై మండల విద్యాధికారిణి వివరణ కోరగా స్టేట్ సిలబస్ సంబంధించి ఈటీఆర్ సబ్మిట్ చేశారని ఎంఈవో చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. సిల్వర్ డేల్ స్కూల్ యాజమాన్యం కాసులకు కక్కుర్తి పడి విద్యార్థుల, తల్లిదండ్రుల జీవితాలతో ఆటలు ఆడుతుందని మండిపడ్డారు. పాఠశాల యాజమాన్యంపై చీటింగ్ కేసు నమోదు చేయాలని లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో నాయకులు చరణ్, తేజ, మణి, గురుచరణ్ తదితరులు ఉన్నారు.

## బిజెపి రాష్ట్ర ఓబిసి సెల్ ప్రచార కార్యదర్శి వీరమల్ల కేశవరావుకు సత్కారం




కూకట్ పల్లి,మేజర్ న్యూస్: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఓబిసి మోర్చా ప్రసార కార్యదర్శిగా నియమితులైన వీరమల్ల కేశవరావును భారతీయ జనతా పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో జరిగిన భారతీయ జనతా పార్టీ సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ నరేష్ కొరడాల, జిల్లా బిజెపి కార్యదర్శి చెన్నమనేని స్రవంతి లతో పాటు బిజెపి నేతలు కేశవరావు నువ్వు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వీరమల్ల కేశవరావు మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర ఓబిసి మోర్చా ప్రచార కార్యదర్శిగా తనను నియమించిన రాష్ట్ర ఓబిసి మోర్చా అధ్యక్షులు జి.ఆనంద్ గౌడ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందనం దివాకర్, అదేవిధంగా సహకరించిన పెద్దలు రాష్ట్ర బిజెపి అధ్యక్షులు, కేంద్ర బొగ్గు గనుల శాఖ మాత్యులు జి. కిషన్ రెడ్డి, కేంద్ర ఓబిసి మోర్చా అధ్యక్షులు రాజ్యసభ ఎంపీ డాక్టర్ లక్ష్మణ్, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు సామ రంగారెడ్డి , మేడ్చల్ అర్బన్ జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎస్. మల్లారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం.రవికుమార్ యాదవ్, రాష్ట్ర ప్రత్యేక ఆహ్వానితులు ఎల్. నరేందర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ కోకన్వీనర్ రాఘవేంద్రరావు మణి భూషణ్ సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# చోరి కేసులో ఇద్దరు అరెస్ట్

మంచాల, మేజర్ న్యూస్ (జులై 26) : ఆగపల్లి క్రషన్ మిషన్ వద్ద విలువైన సామాగ్రి చోరి కేసులో ఇద్దరిని అరెస్ట్ చేసి శుక్రవారం రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. మండల పరిధిలోని ఆగపల్లి సమీపంలో గల క్రషన్ మిషన్ వద్ద ఈ నెల 24న గుర్తుతెలియని వ్యక్తులు రూ.50వేలు విలువ గల వస్తువులను దొంగిలించారని, క్రషర్ మిషన్ సూపర్వైజర్ మంచాల పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టగా ఆలకుంట్ల గోపి, పీట్ల రాజు, దండుగుల శ్రీను, ఇరగడిండ్ల వీరబాబు అనే నలుగురు వ్యక్తులు చోరికి పాల్పడ్డారని పోలీసులు తెలిపారు. వీరిలో ఇద్దరు నిందితులను హయత్‌నగర్‌లోని బంజార కాలనీలో ఆలకుంట్ల గోపి, పీట్ల రాజును అరెస్ట్ చేసి, వారి నుండి దొంగిలించబడిన విలువైన సామాగ్రిని రికవరి చేసామని, అనంతరం రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

# డ్రైనేజీ పనులను ప్రారంభించిన మేయర్ పారిజాత

బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 26): 30వ డివిజన్లో మెట్రో సిటీ డ్రైనేజీ పనులను స్థానిక కార్పొరేటర్ తో కలిసి మేయర్ పారిజాత రెడ్డి ప్రారంభించారు.మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో 30వ డివిజన్ మెట్రో సిటీ కాలనీలో డ్రైనేజీ నిర్మాణ పనులను బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి శుక్రవారం నాడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ భీమిడి స్వప్న జంగారెడ్డి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఫ్రై డే డ్రై డే లో భాగంగా ఆయిల్ బాల్స్ వేయడం జరిగింది. తడి చెత్త పొడి చెత్త గురించి వాటిని వేరు చేయడం పట్ల అవగాహన కల్పించడం జరిగిందని మేయర్ తెలిపారు.

## ఘనంగా సిరి ప్రాపర్టీస్ సిఎండి, అమ్ము ఈవెంట్స్ చైర్మన్ మువ్వల వెంకట్రావు పుట్టిన రోజు వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన మిత్రులు, శ్రేయోభిలాషులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃసిరి ప్రాపర్టీస్ సి.ఎం.డి, అమ్ము ఈవెంట్స్ చైర్మన్ మువ్వల వెంకట్రావు జన్మదిన వేడుకలు వనస్థలిపురం ఆర్టీసి కాలనీలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మిత్రులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొని వెంకట్‌రావుకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. స్ఫూర్తి సేవా సమితి అద్యక్షుడు కొలిశెట్టి సంజయ్‌కుమార్, అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు వేములయ్యగౌడ్, ఆర్టీసి కాలనీ అధ్యక్షుడు ముకుందరాజ్, సంతోష్‌కురుమ, రమేష్ నాయుడు, బాబ్లీ, రాజేష్‌యాదవ్, సత్య, విద్యాకర్, ఎన్ఎస్‌పి టీమ్ మెంబర్స్ జన్మదిన వేడుకల్లో పాల్గొని మువ్వల వెంకట్రావుకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

## 28 వనస్థలిపురం హుడా కాలనీలో బోనాల ఉత్సవం

### బ్రోచర్‌ను ఆవిష్కరించిన కాలనీ, దేవాలయ కమిటీ ప్రతినిధులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం హుడా కాలనీలోని శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి దేవాలయం కమిటి ఆధ్వర్యంలో ఈనెల 28వ తేదీ ఆదివారం బోనాల ఉత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు హుడా కాలనీ అధ్యక్షుడు ఆనంద్‌రాజ్, ప్రధాన కార్యదర్శి కె. సతీష్‌కుమార్, శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి దేవాలయం చైర్మన్ ఎన్. రాములు, ప్రధాన కార్యదర్శి ఎం. శ్రీనివాస్‌రావులు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఉత్సవ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఉత్సవంలో భాగంగా సాయంత్రం ఆరు గుంటలకు పల హారపు బండి ఊరేగింపు, తొట్టెల ఊరేగింపు కార్యక్రమం ఉంటుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మ వారి కృపకు పాత్రులు కావాలని ఈ సందర్భంగా వారు కోరారు.



నూతనముగా నియమితులైనటువంటి తెలంగాణ రాష్ట్ర పౌర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ రియాజ్ ని తెలంగాణ గ్రంథాలయ సంస్థ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు కలిసి శుభాకాంక్షాలు తెలియజే సారు.తమ సమస్యలపై వినతి పత్రం ఇచ్చారు. . చైర్మన్ ను కలిసిన వారిలో తెలంగాణ జిల్లా గ్రంథాలయ సంస్థ యూనియన్ అధ్యక్షులు అయోధ్య , తెలంగాణ జిల్లా గ్రంథాలయ సంస్థ యూనియన్ కోశాధికారి సుకేష్ తెలంగాణ జిల్లా గ్రంథాలయ సంస్థ అవుట్ సోర్సింగ్ యూనియన్ అధ్యక్షులు శ్రీకాంత్, గౌరవ అధ్యక్షులు సుగ్రీవ, రామాంజనేయ రెడ్డి, లావణ్య, శ్రీకాంత్, కిష్టప్ప, సంగమేశ్వర, అలివేలు, లక్ష్మి, ప్రశాంతి మరియు మిగితా అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు ఉన్నారు